ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD. ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published from the Capital

చలికి
* స్వెట్టర్
* బ్లాంకెట్
స్వీంతు, పురుషులకు
బూల్‌చంద్ అండ్ కంపెనీ
అబిడ్‌రోడ్, హైదరాబాదు ఫోను : 36288
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

బెంగాల్ ల్యాంప్స్
జి.ఎస్. పరశురామ్ & కం.
హైదరాబాద్. A.P.

113585

పంచుటి: 16 పంచిక 74 * సికిందరాబాద్ 15-12-1975 సోమవారం * 6 పేజీలు 25 పైసలు

జైల్లో ఆరుమాసాలకుతక్కువ ఉన్నవారికికూడా సహాయం

వీరమాచనేని షష్టిపూర్తి సభలో ముఖ్యమంత్రి వెంగళరావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, డిసెంబర్ 14

ఆరుమాసాలకులోపుగా జైలు జీవితం గడిపిన స్వాతంత్ర్య యోధులకుకూడా ఆర్థిక సహాయంచేసే ప్రతిపాదన రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో కలదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ షష్టిపూర్తి సభలో ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు.

షష్టిపూర్తి సభ సుల్తాన్ బజారులోని గాంధీ జ్ఞానమందిరంలో జరిగింది. పలువురు హాజరైనారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుడైన శ్రీ వెంకట నారాయణకు అభినందనలు తెలియజేశారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శ్రీవెంగళరావు నాయకత్వంలో శ్రీ వెంకట నారాయణ సహకారంతో రాష్ట్రాన్ని సుస్థిరపరచి వెంకట్రోన్నతిని అన్నారు. ఈ రోజు పొట్టి శ్రీరాములు వర్ధంతికూడా కావడం విశేషమని ఆయన అన్నారు.

శ్రీ వెంకటనారాయణ గొప్ప స్వాతంత్ర్యయోధుడని, పి. వి. పి. అధ్యక్షుడుగా పదవీ స్వీకారంచేసిన తర్వాత పార్టీని ఆయన పునరుజ్జీవితం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని 20 సూత్రాల కార్యక్రమాన్ని అమలు పరచడానికి రాష్ట్రప్రభుత్వం ఇంకా సన్నిహితంగా గ్రామస్థాయినుండి అన్నిస్థాయిలలోనూ పనిచేసే సంస్థల ఏర్పాటు విషయం అన్ని పార్టీ అధ్యక్షులతో చర్చిస్తున్నామన్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు ఆయనకు మెమెంటోను బహూకరించారు. మంత్రి శ్రీ కె. ఎ. శేషు ఆయనకు శాలువాతో సత్కరించారు. కార్మికమంత్రి తదితరులు నూతనవస్త్రాలు బహూకరించారు.

శ్రీ వి. వి. రావు, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ గోపాలరావు ఎక్బోటే, న్యాయమూర్తి శ్రీ కొండయ్య, డాక్టర్ సర్వోత్తమ రేగాణి, శ్రీ ప్రభాకర్ జీ, ఉత్సవకమిటీ అధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారి, కార్యదర్శి శ్రీ కాటం లక్ష్మీనారాయణ, శ్రీ వెంకట నారాయణకు దీర్ఘాయుష్యంకోరుతూ ప్రసంగించారు.

శ్రీ వెంకటనారాయణ క్షమాపణ కోరిన సమాధానమిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అంగోలాకుఅమెరికా ఆయుధ పరఫరా: కోల్బే ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 14 (ఎ. పి)

అంగోలా అంతర్యుద్ధంలో అమెరికన్లు ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకోలేదని, ఆయుధాలను మాత్రం సరఫరా చేస్తున్నదని సి. ఐ. ఏ డైరెక్టర్ విలియం కోల్బే విన్న వెప్పారు.

అంగోలాదళాలను ప్రతిపాదించడానికి జైరేకు అమెరికా బిలియన్ డాలర్ల సహాయం ఇచ్చినట్టు తప్పిన వార్తలపై వ్యాఖ్యానించడానికి ఆయన తిరస్కరించాడు.

"రేపు వచ్చి పూర్తి చేస్తాడు!"

న్యూయార్క్, డిసెంబర్ 14 (ఎ. పి.)

కొందరు పనివారి చిత్తశుద్ధి విచిత్రంగా వుంటుంది. తమపనిని ఎవరూ తప్పకుండా పట్టరాదని జాగ్రత్త పడుతుంటారు.

న్యూయార్క్‌లో బూ క్లిగ్ బాటిక్ అనే సంస్థ తన వస్తువుల ప్రచారంకోసం "రేపటి విండో"ను అలంకరించే ఒక వ్యక్తి నగమే అలంకరించి వెళ్ళిపోయాడు. తన అపూర్వ కృషి నగంలోనే అగిపోయిందేమో అని దారినపోయేవారు అనుకుంటారేమో నని అక్కడ ఇలా వ్రాయించి వ్రాశారు. "అలంకర్త మధ్యం పనిచేయాడు. రేపు వచ్చి పూర్తి చేస్తాడు."

సంక్షేమ పథకాల అమలులో సేవా సంస్థల సహకారం

లయన్స్‌సభ్యులకు ముఖ్యమంత్రిహితవు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 14

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సత్వర ఫలితాలనిచ్చేటట్టు చేయడంలోను, వాటికి ప్రజల సంపూర్ణ సహకారం లభించేటట్టు చూడటంలోను సేవా సంస్థలు తోడ్పడాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కోరారు.

ఈ విధంగా ద్విదిశమైన లక్ష్యాలను సాధించడంద్వారా ప్రజా సంక్షేమ సహకారాన్ని సంతరించుకోవడంద్వారా పేద అభివృద్ధి పథకాల నుండి గరిష్ట స్థాయిలో ఫలితాలను సాధించగలమని వంశీయకార్యక్రమాలలో ప్రజలు ఎక్కువగా పాల్గొనేలా చేయగలమని ముఖ్యమంత్రి అభిప్రాయపడినారు.

సికిందరాబాద్ లయన్స్‌క్లబ్ పెర్పీస్ హోటల్‌లో ఏర్పాటు చేసిన లయన్స్ ప్రాంతీయ మహాసభకు ముఖ్యమంత్రి వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. లయన్స్‌క్లబ్‌వంటి సంస్థలు సమాజంలోని వెనుకన్న వర్గాలు పేదలకు ఇతర బలహీన వర్గాలకు తోడ్పడేలా చేయడంలో పనర్మమేనవని ప్రజాసేవా కార్యక్రమాలకై ఇవి వెనుకన్నవర్గాల నుండి నిధులను సమకూర్చగలవని ఆయన అన్నారు.

జాతీయ సమాజంలో లైన్స్‌తత్వం స్థిరమైన ప్రాతిపదికను కల్పించుకోవాలంటే వీటి సేవాకార్యకలాపాలు గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించాలని వనగాలోకన్నా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ క్లబ్‌లు ఏర్పాటుకుండటం సంతోషకరమైన విషయమని, ఇది ఆహ్వానించవలసిన పరిణామమని ముఖ్యమంత్రి అన్నారు.

యువతరం వారే లయన్స్ క్లబ్ సభ్యులుగా చేరుతుండటం హర్షదాయకమని, భవిష్యత్తు వారిదేనని, చారిత్రక కారణాల వల్ల సమాజంలో బలహీన వర్గాలు అణగదొక్కబడినవారుగా ఉన్న ప్రజల అభ్యున్నతికి వారి వ్యాయామైన కాంక్షలను పూర్తిచేయడానికి తగు అవకాశాలను కల్పించడంలో యువతరం తమ పాత్రను నిర్వహించగలదనడంలో సందేహం లేదని ముఖ్యమంత్రి తమ విశ్వాసాన్ని వ్యక్తంచేసారు.

లైన్స్‌తత్వం, సిద్ధాంతాలు ఆధునిక భారతానికి అనుగుణమైనవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధించదలచేసంక్షేమ రాజ్యాన్ని బలపరచేవని ఆయనఅన్నారు. మనదేశంలో వెయ్యి లైన్స్ క్లబ్‌లున్నాయని వాటికి 45 వేల సభ్యత్వం ఉన్నదని ముందు సంవత్సరాలలో ఈ సంస్థకార్యకలాపాలు ఇంకా విస్తరిల్లాలని ముఖ్యమంత్రి కాంక్షించారు.

లైన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్. నారాయణరావు తమస్వాగత ప్రవచనంలో గ్రామీణ ప్రాంతాలకు లైన్స్‌క్లబ్‌లు తమ సేవలను విస్తరించుతున్నాయని గ్రామీణ ప్రాంతాలలో త్వరలో మరికొన్ని క్లబ్‌లను తెరవబోతున్నామని తెలిపారు. పేదవర్గాలకు తోడ్పడవలసిన అవసరాలను ఆయన వివరించారు.

మాజీ జిల్లా గవర్నర్ లైన్ ఎ. ఎం. గోవర్ధన్ ఈనెల 21నుండి తెరుచుకోనున్న సికిందరాబాద్ కంటోన్మెంట్‌లయన్స్‌క్లబ్ ఆరోగ్య శిబిరాన్ని విస్తరించనున్నదని తెలిపారు.

కాబోయే లైన్ ఏ. వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రికి ఇతరులకు స్వాగతం చెప్పారు. లైన్ ఎ. ఎం. కృష్ణకుమార్ ముఖ్యమంత్రి వెంగళరావు నాయకత్వంలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధిని సాధిస్తున్నదీ వివరించారు. లైన్ కె. ఆర్. నందగోపాల్, లైన్ ఎం. శుభంగరెడ్డి, లైన్ కె. దత్తా తేయులు మొదలగు వారు ఈ సభకు హాజరయినారు.

దేశమంతటా ఈద్ వేడుకలు

న్యూఢిల్లీ, డిసెంబరు 14 (పిటిఐ)

బక్రీద్ పండగ పండర్భంగా నేడు దేశమంతటా లక్షలాదిమంది ముస్లింలు మసీదులవద్ద ఈద్ ప్రార్థనలు జరిపారు.

హైదరాబాద్ నగరంలో అసంఖ్యాక ముస్లిం మతస్థులు నేడు బక్రీద్ పండగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

నగరంలో పలుమసీదులలో, ముస్లిం పవిత్ర స్థలాలలో చేరి ఈద్ ప్రార్థనలు చేశారు.

విజయవాడలోజరిగిన ప్రార్థన సమావేశాలన్నిటిలోను పెద్ద ఈద్-గాహ్‌లో జరిగినట్టిది. వ్యాయ. కారాగారశాఖ మాత్యులు శ్రీ అనీఫ్‌పాషా ఈద్-గాహ్ ప్రార్థనలలో పాల్గొన్నారు. ప్రార్థనలను జనాబ్ హాజీ కాజీ జఫ్‌మరీ-పాతిమా ప్రారంభించారు. పెరాయ్ మసీదులో జరిగిన ప్రార్థనలను జనాబ్ అమీర్‌ఖాన్ సాహెబ్ ప్రారంభించారు.

రాష్ట్రపతికి ప్రధాని ప్రభృతుల అభినందన

బక్రీద్ పండర్భంగా నేడు రాష్ట్రపతి నజ్రుద్దీన్ అలీ అహ్మద్‌కు ఉపరాష్ట్రపతి బి. డి. జెట్టి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, కేంద్రమంత్రులు, రాయబారులు మరి పెక్కుమంది ప్రముఖులు అభినందించారు.

ఉదయం రాష్ట్రపతి ప్రార్థనలకోసం ఈద్-గాహ్‌కు వెళ్ళారు. ఆయన మసీదులోనే ఏర్పాటుచేసిన ఈద్ ప్రార్థనలకు హాజరయ్యారు. ఆయన పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

ఈయేడు విద్యావ్యయం 180 కోట్లు

నూరుల్‌హసన్ వివరణ

విశాఖపట్టణం, డిసెంబర్ 14 (యు. ఎన్. ఐ)

1975-76 సంవత్సరంలో దేశంలో విద్యాభివృద్ధి వ్యయం 180 కోట్ల మేరకు ఉండబోతోంది. దీనిలో కేంద్రం వాటా 60 కోట్లు ఉండబోతోంది కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్‌హసన్ నేడిక్కడ చెప్పారు.

వచ్చే సంవత్సరం జాతీయ ఆదాయం పెరుగుదలకు అనుగుణంగా విద్యాభివృద్ధి వ్యయం పెంచడం జరుగుతుందని ఆయన చెప్పారు.

పదుచ్చేరిలో ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయడం జాతీయ స్థాయిలో ఒక బహిరంగ విశ్వవిద్యాలయం స్థాపనకు ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పారు.

దేశంలో విద్యాలయాలు, పరిశోధన కేంద్రాలలో ప్రయోగశాలలకు కావలసిన సామగ్రిని విదేశాలనుండి దిగుమతి చేసుకొనడం చాలా వ్యయంతో కూడుకొనియున్నందున ఈ పరికరాలను దేశంలోనే ఉత్పత్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని రూపొందించిందని ఆయన చెప్పారు.

శ్రీహసన్ నేడిక్కడ ఎలక్ట్రానిక్ పరికరాల కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ పై విషయాలు చెప్పారు.

మహిళా విద్యాపథకం

వాగపూర్, డిసెంబర్ 14 (పి. టి. ఐ.)

మహిళా విద్యపై ఈనెల 25 నుండి 28 వరకు వాగపూర్‌లో జరగాల్సిన జాతీయ స్థాయి సదస్సు అధ్యక్షురాలు వెంకట నాయిడా పడిపోయి, సదస్సు జరిగే తేదీ తర్వాత ప్రకటిస్తారు.

మక్కాసమీపాన ఘోరఅగ్ని ప్రమాదంలో పలువురిమృతి

జాదుస్వలాం, డిసెంబర్ 14 (యు.పి.ఐ)

ప్రవక్త మహమ్మద్ జన్మస్థానం, ముస్లింల పవిత్ర నగరమైన మక్కా సమీపాన వంతవించిన హోర అగ్ని ప్రమాదంలో అధికసంఖ్యలో యాత్రికులు దుర్మరణం చెందారని టాంజానియా ప్రభుత్వ సమాచారశాఖ నేడిక్కడ వెల్లడించింది.

ఒక సమయం టాంజ్ ద్రర్లకి యాత్రికుల కవిరాలకు విస్తుంటుబుప్పదని, కాలిన దేహాలలో ఆ సమీపానగలజ్ప్రజ్రులన్నీ వింతిపోయాయని ఆ సమాచారంలో వెల్లడయింది.

మక్కా యాత్రకై వెళ్ళిన టాంజానియా ఉపాధ్యక్షుడు అబూద్ జాంబే, ప్రధాన మంత్రి రషీద్ కవావా వెంట వెళ్ళిన సమాచార అధికారులనుండి శుభవార్త అందినది. అయితే టాంజానియా అధికారులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

చవాన్ పారిస్ చేరిక

పారిస్, డిసెంబర్ 14 (ఎ. ఎఫ్. పి)

భారత విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ మ్యూరిల్లిమండి నేడు పారిస్ చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో భారత రాయబారి శ్రీ డి.ఎన్. ఘట్టర్జీ ప్రభృతులు ఆయనకు ఓర్లీ విమానాశ్రయంలో స్వాగతంచెప్పారు.

ఫక్రుద్దీన్‌తో ఫిషర్ చర్చలు

జర్మన్‌డెమాక్రటిక్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి ఓస్కార్ ఫిషర్ నిన్న అరగంటసేపు రాష్ట్రపతి శ్రీ నజ్రుద్దీన్ అలీ అహమదతో చర్చలు జరిపారు.

భారతదేశపు వాయుకుంలో జాను జరిపిన సంభాషణలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన రాష్ట్రపతితో చెప్పినట్టు తెలుస్తున్నది.

హెబియస్ కార్పస్ పిటిషన్లు దాఖలుచేసే హక్కుపై సుప్రీం కోర్టులో నేడే విచారణ

న్యూఢిల్లీ, డిసెంబరు 14 (యు.ఎన్.ఐ)

హైకోర్టులలో హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్ పెట్టకోవడానికి పౌరులకు ఏ మేరకు హక్కుగలదనేవిషయంపై అత్యవసర పరిస్థితి క్రింద ఖండింపబడ్డ కొందరి తరపున పెట్టబడ్డ పిటిషన్ల విచారణను సుప్రీంకోర్టు రేపు ప్రారంభిస్తుంది. అత్యవసరపరిస్థితి సందర్భంగా అరెస్టయిన కర్నాటక, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో నిర్బంధంలో ఉన్న వందమంది తరపున ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే అధ్యక్షతన ప్రత్యేకంగా ఏర్పాటైన రాజ్యాంగ వివాదాలపీఠం ఈ పిటిషన్లపై విచారణ జరుపుతుంది. ఈ పిటిషన్లలో ఇంకా న్యాయమూర్తులు వై. వి. చంద్రచూడ్, హెచ్. ఆర్. ఖన్నా, ఎమ్. హెచ్. బేగ్ పి ఎన్ భగవతి ఉన్నారు.

హైకోర్టులలో హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్ పెట్టుకునే హక్కు భారత పౌరులకి భారత రాజ్యాంగంలో పొందుపరచబడింది. ఈ హక్కు, అక్రమమైన అరెస్టుల నుండి నిర్బంధాల నుండి అతనికి రక్షణనిస్తుంది. ప్రజాస్వామ్యంలో బహుశా అత్యంత పిలువబడిన పౌర హక్కు ఇదే నేమో ఈ హక్కు మనకు బ్రిటిష్ చట్టం నుండి సంక్రమించింది.

దీని ప్రకారం, అరెస్టయిన వ్యక్తిని కోర్టులో హాజరుపరచవలసిందని అరెస్టు చేసిన అధికారిని ఆజ్ఞాపించవలసిందని హైకోర్టును కోరే హక్కు పౌరులకి ఉంటుంది. అలాగే ఏ కారణాలపై అరెస్టు చేసి నిర్బంధంలో ఉంచిందీ దస్త్రాన్ని చేయవలసిందని కోర్టును కోరే హక్కు కూడా పౌరులకి దీనివల్ల సంక్రమిస్తుంది.

అక్రమమైన నిర్బంధం నుండి రక్షణ నిచ్చే వ్యక్తిగత స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పౌరులకిచ్చే రాజ్యాంగ పరమైన హక్కును నమరించి ఈ దేశంలో అనేక పార్టీ న్యాయస్థానాలు తీర్పు ఇచ్చాయి. ఇందులో ప్రముఖమైనది. ఎ.కె.గోపాలన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.

ఈ పౌరి ప్రస్తుతం సుప్రీంకోర్టు ముందున్న పిటిషన్లకు సంబంధించిన వ్యక్తులను పార్లమెంటు ఆమోదించిన అంతరంగిక భద్రతాచట్టం నిబంధనం క్రింద ప్రభుత్వం నిర్బంధంలో ఉంచింది

అమ్మాయిలమధ్య తగవుతీర్చబోతే....

న్యూయార్క్, డిసెంబర్ 14 (ఎపి)

అక్కడ తమలో తాము తన్నుకుంటున్న ముగ్గురు అమ్మాయిలను విడిపించబోయి చావును కోరి తెచ్చుకొన్న ఒక అభాగ్యుని విషాద గాథ విన్న తెలియచ్చింది.

ఈ అభాగ్యుని పేరు పెడ్రో పెరేస్ పబ్లిక్ పేంటిలో గుమస్తా. మొన్ననే పుట్టినరోజు పండుగ జరుపుకొన్నాడు. ముగ్గురు పదహారేళ్లలోపు చిన్న అమ్మాయిలు పోట్లాడుకుంటడం చూచి, పోట్లాట ఆపి, శాంతింపచేయబోయాడు. ఎందుకేమువలాడితోక్యం? అని వాళ్ళు అనుకున్నారేమో ఎదురు తిరిగి అతనిపై పడ్డారు. ఒకఅమ్మాయి రాతితోనో దెబ్బతోనో అతని తలపై బాదింది. ముగ్గురూ కసితీరా అతన్ని తన్నారు. కొట్టారు. అతడు పట్టిన రోజు పండుగనాటి రాత్రే అన్నత్రిలో ప్రాణాలు విడిచాడు.

పానం: అతని ఇల్లాలు, ఇద్దరు కుమార్తెలు అతనికోసం విలపించగా మరి ఆ ముగ్గురు అకాయ పిల్లలను పోలీసులు అరెస్టు చేశారు.

పారిశ్రామిక సంబంధాలు మెరుగుపరచడం ద్వారా ఉత్పత్తి హెచ్చింపు

వరంగల్‌లో మంత్రి అంజయ్య సూచన

హైదరాబాద్, డిసెంబర్ 14

కార్మికులు, యాజమాన్యం మధ్య ఉత్తమ పారిశ్రామిక సంబంధాలను నెలకొల్పడానికి, పరిశ్రమలలో ఉత్పత్తిని పెంచడానికి దాని యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యాన్ని కల్పించే విషయమై అవసరమైన మేరకు రాజ్యాంగ సంస్కరణలను తేవాలని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు కోరారు.

పరిశ్రమల నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యం అనే అంశంపై రాష్ట్ర ఉత్పాదక మండలి ఏర్పాటుచేసిన గోష్ఠికి మంత్రి శ్రీ అంజయ్య ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రంలోపారిశ్రామిక రంగంలో కల్పిస్తున్న ప్రశాంతి అత్యవసర పరిస్థితి వల్లనే కాని మరొకటి కాదని ఆయన అన్నారు.

కార్మికులు యాజమాన్యం మధ్య సహకారం బహిరంగా ఉండాలని, కేవలం లాభాల ఆర్జన దృష్టితోనే యాజమాన్యం వ్యవహరించరాదని మంత్రి శ్రీ అంజయ్య సూచించారు.

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు తగు ప్రాతినిధ్యం ఇచ్చేలా యాజమాన్యాన్ని ఒత్తిడి చేయడానికి ప్రభుత్వానికి అధికారాలు ఉండాలని శ్రీ అంజయ్య అభిప్రాయం పడినారు.

కార్మికులకు ఎక్కువ వేతనాలు ఇవ్వడం వల్ల ఆ పరిశ్రమలే ఎక్కువ ప్రయోజనాలు సిద్ధించుకొనాయని, కార్మికుల కొనుగోలు శక్తి పెరుగడం వల్ల మొత్తం పరిశ్రమలకే లాభం కలుగుతుందని, వ్యవసాయ కూలీలకు హెచ్చుకూలీలు ఇవ్వడంవల్ల పరిశ్రమలకు కొత్త మార్కెట్ ఏర్పడుతుందని ఆయన అన్నారు. కార్మికులకు సాధ్యమైనంతవరకు తప్పనిసరిగా చేయించడానికి ప్రభుత్వంఆలోచిస్తున్నదని మంత్రి శ్రీ అంజయ్య తెలిపారు.

ప్రైవేటురంగం విస్తరణకు ప్రభుత్వం ఎన్నడూ వ్యతిరేకంకాదని, ప్రయివేటు రంగంలో ఉత్పత్తి అయ్యే సామగ్రి సవ్యంగా వంపిణీ అయ్యేలా ప్రభుత్వం అదుపు చేయదలచిన్నదని పారిశ్రామిక సంబంధాలు సవ్యంగా కొనసాగడానికై కార్మికసంఘాలమధ్య శత్రుత్వాలను తగ్గించాలను అంతమొందించాలని కార్మిక మంత్రి శ్రీ అంజయ్య సూచించారు.

కార్మికుల జీవనానికి అవసరమైన ఇళ్లు, విద్య వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని అయన కోరారు.

రాష్ట్ర ఉత్పాదకమండలి కార్యదర్శి రామారావు మాట్లాడుతూ ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు. ఉత్పత్తి పెంచడానికి కార్మికులు యాజమాన్యమధ్య సామరస్య సంబంధాలుండాలని. కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యం ఉండాలని రామారావు కోరారు.

లేబర్ కమిషనర్ శ్రీ బి.ఎన్. వాజ్‌పేయి వక్తృత్వాలను వారిమండి కార్మికులను కాపాడవలసిన వారికి వరవతి సౌకర్యాలను కల్పించాలని సూచించారు.

వ్యవసాయరంగంనుండి అదనపు వనరుల సేకరణ

రాష్ట్రాలకు రిజర్వుబ్యాంకు అధ్యయన బృందం సూచన

బొంబాయి, డిసెంబర్ 14 (యు.ఎన్.ఐ)

రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయ రంగం నుండి ఇతోధికంగా వనరులు వనరుల ద్వారా తమ ఆదాయాలను పెంచుకోవడం అవసరమని రిజర్వుబ్యాంక్ నివేదికలు రాష్ట్రప్రభుత్వాల ఆదాయాలను గురించిన పరిశీలనలో పేర్కొన్నట్టు గత పెట్టెలు తరలో విడుదలైన రిజర్వుబ్యాంక్ బులెటిన్‌లో తెలియజేశారు.

రాష్ట్రాలు వనరుల ద్వారా సేకరించుకుంటున్న ఆదాయాలు జాతీయ ఆదాయం పెరుగుదలకు అనుగుణమైన విస్తృతిలో ఉండడంలేదనీ, ధరలు విపరీతంగా పెరిగి వనరులను పెంచడం జరిగినప్పటికీ కూడా జాతీయ ఆదాయంలో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాల నిష్పత్తి పరిణతి తగ్గిపోతున్నదేతప్ప ఒకస్థిరస్థాయికి రావడం లేదనీ రిజర్వుబ్యాంక్ నివేదికలు తమ పరిశీలనలో పేర్కొన్నాయి.

జాతీయ ఆదాయంలో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు 1972-73లో 4 పాయింట్ 5 శాతంకాగా అది 1973-74 లో 4 పాయింట్ 7 శాతానికి 1974-75 లో 4 పాయింట్ 5 శాతానికి తగ్గిపోయిందని వారు పేర్కొన్నారు.

ఇలా రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాల శాతం తగ్గిపోవడానికి ఆయా రాష్ట్రాలు కొన్నివరకాల ఎన్నులపైనవే విశేషంగా శ్రద్ధవహిస్తూ వ్యవసాయరంగం నుండి వనరులు సేకరించడం తప్ప గత్యంతరంలేదనీ వారన్నారు.

1975-76లో కేంద్ర ప్రణాళిక పెట్టుబడులను గత సంవత్సరంకంటే 594కోట్లు పెంచడం జరిగింది. అయితే వివిధ రాష్ట్రాలు అదనపువనరులకై విధించిన అదనపు పన్నుల మొత్తం 83కోట్ల మేరకు మాత్రమే ఉన్నాయి. 18 రాష్ట్రాలు లోటు బడ్జెట్లనే ప్రవేశపెట్టాయి. 8 రాష్ట్రాలు లోటు భర్తీ చేయనేలేదు. 7 రాష్ట్రాలు కొంతమేరమాత్రమే లోటు భర్తీ చర్యలు తీసుకున్నాయి. 9 రాష్ట్రాలు మాత్రం అదనపు వనరులకై తీసుకుంటున్న చర్యలద్వారా 83కోట్ల అదనపు వనరులు సేకరించే పిలుపునిచ్చాయని వారా పరిశీలనలో తెలియజేశారు.

అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం స్మగ్లర్ నిర్బంధానికి ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (పి.టి.ఐ.)

స్మగ్లర్లు, విదేశీ మారకద్రవ్యం అక్రమవ్యాపారాలకు పాల్పడేవారి నిర్బంధ కాలాన్ని అత్యవసర పరిస్థితితో ముడిపెట్టడానికి ప్రభుత్వానికి వీలుకల్పిస్తూ రాష్ట్రపతి శ్రీ నజ్రుద్దీన్ అలీ, అహమద్ నేడు స్మగ్లింగ్ నిరోధక చట్టాన్ని సవరించేందుకు ఆర్డినెన్స్ జారీచేశారు.

పై రకాల నేరస్థులను ఏడాదిపాటుగాని రెండేళ్ళుగాని లేదా దేశంలో అత్యవసరపరిస్థితి కొనసాగినంతకాలంగానిని నిర్బంధంలో ఉంచడానికి ఈ సవరణవల్ల వీలవుతుంది.

ఇప్పటికే అరెస్టయినవారిని నిర్బంధాన్ని అదనపు కాలానికి పొడిగించడానికి కూడా ప్రభుత్వానికి ఈ విధంగా అధికారం లభించింది.

చలిగాడ్పులవల్ల 21మంది మృతి

లక్నో, డిసెంబర్ 14 (యు.ఎన్.ఐ)

ఉత్తరప్రదేశ్‌లో ఉధృతంగా వీస్తున్న ఇటీవలి చలిగాడ్పులలో మొత్తం 21 మంది మరణించారు. రాష్ట్రంలోని వివిధప్రాంతాలలోనున్న రికార్డయిన కనిష్ట ఉష్ణోగ్రత 5 డిగ్రీలని వాతావరణసంస్థ పేర్కొన్నది.

పటంచెరువద్ద దారక్ మెటాలిక్ పౌడర్స్ సంస్థను ఈ నెల 11న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపన జరిపిన దృశ్యం. అధ్యక్షత వహించిన కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి, పారిశ్రామికాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. ఏ. రామారావులను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

'కళాప్రపూర్ణ' పాతూరి నాగభూషణం

ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమ మూల పురుషులలో ఒకరు శ్రీ పాతూరి నాగభూషణం. ఆయనకు ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ఈ నెల 18వ తేదీన 'కళాప్రపూర్ణ' బిరుదాన్నిచ్చి గౌరవించారు. మరి మేధావహమైన విషయం.

శ్రీ నాగభూషణం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి, ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు ఆనరరీ కరెస్పాండెంటు, కాళ్యదర్శి, స్కూల్ ఆఫ్ లైబ్రరీ సైన్సు ప్రిన్సిపాల్, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శాసన నిర్మాతలలో ఒకరు, స్టేట్ లైబ్రరీ కమిటీ సభ్యులు, గాంధీ స్మారక నిధి స్టేట్ బోర్డు మెంబరు, గాంధీసాహిత్య ప్రచార సమితి సంపాదకవర్గ సభ్యులు, విజయవాడ కేంద్ర గాంధీ శతాబ్ద ప్రచార కమిటి...ఇలా ఎన్నెన్నో ప్రజాహిత సంస్థలలో ఆయన ప్రముఖ నిర్వాహకులు, కాళ్యదర్శి.

శ్రీ నాగభూషణం 1907లో తెనాలి తాలూకా పెదపాలెంగ్రామంలో జన్మించారు. పన్నెండేండ్ల ప్రాయంలోనే స్వగ్రామంలో ఆయన నెలకొల్పిన 'బాలసరస్వతీ భాండాగారం' ఆయనతోపాటు పెరిగి పెద్దదై పదెనిమిది వేల గ్రంథాలతో కేంద్ర గ్రంథాలయంగా రూపొంది ఆ ప్రాంతంలోని నలభై గ్రామాల ప్రజలకు ప్రయోజనకరమైన సంస్థగా విలసిల్లింది. దీని పెంపొందటానికి ఆయన చేసిన కృషి, ఎదుర్కొన్న ఇబ్బందులు, సాధించిన విజయాలు ఆయనకు గ్రంథాలయ రంగంలో అపారమైన అనుభవాలను యిచ్చాయి. ఆ చిరుప్రాయంలో ఆరంగంపైన గతి కట్టి ప్రవేశించిన శ్రీ నాగభూషణం నేటి వరకు అదేరంగంపై నడవరాని గా నడిస్తున్నారు.

శ్రీ నాగభూషణం గాంధీజీ పిలుపు నందుకొని 1930లో స్వాతంత్ర్య సమర రంగంలో ప్రవేశించారు. సైమన్‌కమిషన్ బాయ్‌కాట్ ఆందోళనలో పాల్గొన్నారు. జాతీ దెబ్బలు రుచి చూచి, జైలుకు వెళ్ళారు. 1930లో ఒక సంవత్సరం, '32లో ఆరు నెలలు కఠిన కారాగారవాస శిక్షను అనుభవించారు. స్వాతంత్ర్యోద్యమంవట్ల ఆకర్షణ, ఉత్సాహం, గాంధీ ప్రభోధ ప్రభావం ఉన్నప్పటికీ ఆయన దృష్టి గ్రంథాలయ సేవ చుట్టనే లగ్నమై వున్నది. దేశంలో అధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులుగా, మూఢ విశ్వాసాలలో తడుమబడియున్న స్థితిలో జీవిస్తున్నారు. స్వాతంత్ర్య సంపాదనగాని, ప్రజా స్వామ్య సౌకర్యాలను గాని ప్రజలు సంపూర్ణంగా అనుభవించ గలగాలంటే ప్రజలు విద్యావంతులు కావాలన్న నిశ్చయాన్ని ఆయన అనాదే గ్రహించి, ఒకవంక స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా సాగుతుంతగా మరొకవంక తన గ్రంథాల యోద్యమానికి నుంచి ఊపు నుంచెక్కుకున్నారు. దీనికి తోడు వయోజన విద్య, హరిజనోద్ధరణ కార్యక్రమాలను కూడ చేపట్టారు.

'సేవాశ్రమం' పేరట ఆయన ఆదే గ్రామంలో నెలకొల్పిన విద్యా సంస్థకు హరిజనులను రానిచ్చినందుకు గ్రామ బహిష్కరణకు గురియైనారు. ఊరికి దూరంగా పాక వేసుకొని తాను, తన సహోదరులు హరిజన బాలురకు విద్యా బోధన సాగించారు. ఆ రోజుల్లో హరిజనులను కాకటం అగ్రవర్ణాలవారి దృష్టిలో పెద్ద నేరం! అయినా ఆయన దీనిని లక్ష్యపెట్టలేదు. - తన దీక్షను విరమించలేదు.

ఆ రోజుల్లో మాతృదేశ భక్తులు దేశ సేవకై వివిధ రంగాలను ఎంచుకొని ముందుకుతుంటే, అత్యధికులు రాజకీయ రంగం వైపు మొగ్గుతుంటే, శ్రీ నాగభూషణం గ్రంథాలయోద్యమాన్నే వరించారు. ఈ విషయాన్ని సుప్రసిద్ధ విమర్శకులు శ్రీ సురవరం ప్రతాపరెడ్డి ఒక్క వాక్యంలో చెప్పారు. "శ్రీ నాగభూషణం గ్రంథాలయోద్యమంలో ప్రవేశిస్తూనే 'నాతి చరామి' అని వాగ్దానం చేసికొన్నట్లు కనిపిస్తున్నది"— అన్నారు.

కొంతకాలం గుంటూరు జిల్లా కాంగ్రెసు సభ్యులుగా, మరి కొంతకాలం రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యులుగా ఉన్నప్పటికీ శ్రీ నాగభూషణం దృష్టి తమ కిష్టమైన విద్యా రంగం మీదనే ఉన్నది. అందుచేతనే నేటివరకు అదేరంగంలో నిరుగు విరామం లేకుండా పాటుబడుతున్నారు.

తెనాలి తాలూకా గ్రంథాలయ సంఘం కార్యదర్శిగాను, గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం కార్యదర్శిగాను పనిచేస్తూ జిల్లాలో ఉద్యమ వ్యాప్తికి తీవ్రంగా కృషి చేశారు. దూర యువకులను చేరదీసి గ్రంథాలయ స్థాపనకు ప్రోత్సహించడం, శాఖా నిర్వహణలో సలహాలు, సూచనలు, సహకారం అందించడం, స్త్రీజనప్రజలలో, శ్రీలలో, బాల బాలికలలో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించటం ఆయన నిత్య కార్యక్రమాలుగా రూపొందించుకొన్నారు. వీటికితోడు రాత్రి పాఠశాలలు ఏర్పాటు చేసి వయోజనులను సమీకరించి వారిలో అవగాహన జ్యోతిని వెలిగించటం మరొక బృహత్తరమైన బాధ్యత: వీరి విద్యా ప్రచార కార్యక్రమానికి పటాక స్థాయిలో రోజు గ్రంథాలయం

ఆ రోజుల్లో పడవ ప్రయాణాలు సర్వ సామాన్యం. మెల్లగా సాగే పడవల్లో ప్రయాణీకులు అనవసర ప్రసంగాలు చేస్తూ, వాగ్వాదాలకు దిగుతూ, ఆత్మస్థైర్యాలు నిండలేక సమయాన్ని వ్యర్థం చేయడం గమనించిన శ్రీ నాగభూషణం బోటు గ్రంథాలయ నిర్వహణమనే వినూత్న ప్రయోగాన్ని చేసి, ప్రయాణీకుల దృష్టినే కాకుండా యావద్భారత దృష్టిని, తద్వారా ప్రపంచ దృష్టిని తూడ ఆకర్షించారు.

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖలో లైబ్రేరియన్‌గా పనిచేసిన శ్రీ ఎస్. సి. చక్రవర్తి ఈ విషయాన్నే పేరి పట్టి పూర్తి సందర్భంలో జనవరి తొమ్మిదవ "పెదపాలెం గ్రామంలో శ్రీ నాగభూషణం, ఆయన సహచరులు నెత్తి మీద పుస్తకాల కట్టలు పెట్టుకొని, బోటు పడ్డకు వెళ్ళి, వాటిని ప్రయాణీకులకు పంచిపెట్టి చదివించిన దృశ్యం అత్యద్భుతం! ఆ బడియాను, ఆ ఉత్సాహాన్ని ప్రశంసించడానికి మాటలు చాలవు..." అన్నారు.

నిజానికి ఆరోజుల్లో ఈ గ్రంథాలయ రవాణా అన్నివిధాలా పాటుబడి వుండక

పోతే నేడుమనమీమాత్రంగా నైనా గ్రంథాలయ ప్రయోజనాలను పొందగల్గేవారము కామనటంలో అతిశయోక్తి లేదు.

తమ అత్యంత కీలక, ఉత్సాహంతో నాటి ఉద్యమరంగంలో కొందరిని— స్వాతంత్ర్యోద్యమందైన నుండి విద్యాప్రచార ద్యమం దైనను నుండి తమ సర్వస్వతంత్రతలను పణాదులుగా చేసి నిష్కాంతరాలతో పనిచేసిన వారిని పట్టి పూర్తి సందర్భంలో జనవరి తెల్లవారు "పెదపాలెం గ్రామంలో శ్రీ నాగభూషణం, ఆయన సహచరులు నెత్తి మీద పుస్తకాల కట్టలు పెట్టుకొని, బోటు పడ్డకు వెళ్ళి, వాటిని ప్రయాణీకులకు పంచిపెట్టి చదివించిన దృశ్యం అత్యద్భుతం! ఆ బడియాను, ఆ ఉత్సాహాన్ని ప్రశంసించడానికి మాటలు చాలవు..." అన్నారు.

నిజానికి ఆరోజుల్లో ఈ గ్రంథాలయ రవాణా అన్నివిధాలా పాటుబడి వుండక

భారత్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

మెటీరియల్స్ డిపార్ట్‌మెంట్

ఎంపి/ప్రకటన-10/75-76. క్రింది తెల్పిన వాటిని సరఫరా చేయుటకు 31-1-76వ తేదీవరకు సీలు వేయబడిన అవర్లు స్వీకరింపబడును.

i) క్యూ-కెన్ క్రమర్లకు 30 నెం. టాప్లేట్లు (డ్రాయింగ్ ఏర్పాటు చేయబడును)
ii) అండర్‌గ్రౌండ్ సపోర్టులకు హెడ్ సెక్షన్ గ్రైడ్సు (150×150 ఎంఎం ఆర్.ఎస్ జాయిస్టులు) లేదా 90 పౌన్లలో చేయబడిన స్టీలు ఆర్చ్ సెట్లు 1002 (డ్రాయింగ్ ఏర్పాటు చేయబడును)

పూర్తి వివరాలు, నిబంధనలు మరియు డ్రాయింగులను మేనేజర్, మెటీరియల్స్ డిపార్ట్‌మెంట్, భారత్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్, ఆర్గంపాస్ట్, కె.జి.ఎఫ్-0 (కర్ణాటక రాష్ట్రం) నుండి ప్రతి బిడ్డుకు రొక్కంగా/ఎం.ఓ/క్రాస్డ్ పోస్టులు అర్థరుగా పంపిన ఇవ్వబడిని రు. 20/-లను చెల్లించి దరఖాస్తును పంపి పొందవచ్చును. టెండరు పారాలు ఇచ్చుటకు ఆఖరు తేదీ 8-1-76.

davp-902 (10)75

అధిక పంట దిగుబడులకోసం
అజీత్ ఇంజన్ పంపింగ్ సెట్



బాట్లిబాయ్ వారి వ్యవసాయ ఉపకరణములను వుపయోగించండి

బాట్లిబాయ్ అండ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్

BATLIBOI

వి.వి. గాంధీ మార్గ్, ఫోర్ట్, బొంబాయి-400 023.
భారత దేశమందంతటా బ్రాంచీలు, డీలర్లు కలరు.
నేడే మీకు దగ్గరలో గల బాట్లిబాయ్ డీలర్‌ను కలుసుకోండి.

ఎదిగే పిల్లల
ఉజ్వలమైన భవిష్యత్తుకు

మీ అనురాగాన్నిమించిన
ఆదాయాన్ని చేకూర్చే
ఇండియన్ బ్యాంక్
క్యాష్ సర్టిఫికెట్లను కొనండి

మీ ప్రియమైన పిల్లలకు మీరు ... అనురాగాన్ని ధృతపరుస్తాయి ఇండియన్ బ్యాంక్ క్యాష్ సర్టిఫికెట్లు. మీకు ఏ మాత్రం శ్రమలేకుండా పొదుపుచేయుటకు మార్గదర్శి ఇండియన్ బ్యాంక్ క్యాష్ సర్టిఫికెట్లు. రు. 10,000 లు కిమ్మత్తుచేసే క్యాష్‌సర్టిఫికెట్టును రు. 2,233 లు మాత్రం చెల్లించి మీరు పొందవచ్చు. ఇంతకన్నా తక్కువ కిమ్మత్తుగల సర్టిఫికెట్లుకూడా లభించగలవు. మీ కాతాతుకు పొదుపుచేయగల, వేచియుండే సమయానికి తగిన క్యాష్ సర్టిఫికెట్టును మీరు పొందవచ్చు.

యావద్భారతంలోని మా 560 శాఖలకు వైగాగల, మీ సమీపంలోని ఏ శాఖతోనైనా సంప్రతించండి.

INDIAN BANK

ఇండియన్ బ్యాంక్
(భారత ప్రభుత్వంవారే నామందులు)
హెడ్‌ఆఫీసు: 17, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు 600 001

FDS IB 2273 TEL

తావలెను

ఐ. టి. ఐ. తోను లేదా హైడ్రాలిక్ అండ్ స్టీమ్ సిస్టమ్‌తో 3 సంవత్సరాల అనుభవం వున్న ఫిట్టర్ల కావలెను. పూర్తి బయోడాటాతో వెంటనే దరఖాస్తులు బాక్స్ నెం. ఏ. బి. 5 కేరాఫ్ ఆంధ్రభూమికి పంపవలెను.

కిసాన్
అగ్రికల్చర్ టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్

తాజ్ ఐస్ క్రీం ఎదుట, నాంపల్లి
హైదరాబాదు-500001

పార్ట్‌టైమ్ లెక్చరర్లు లేదా ఇన్‌స్ట్రక్టర్లు ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి.

యోగ్యతలు:- కనీసం 50% మార్కులతో బి. ఎస్. సి. వి. యు. సి. మల్టీ పర్పస్ ఉత్తీర్ణులై వుండాలి. లేదా టి.టి.సి (అగ్రికల్చర్)

దరఖాస్తులు దిగువ సంతకం చేసిన వారికి 20-12-1975 తేదీలోగా చేరునట్లు పంపాలి.

గమనిక:- 21-12-75 తేదీ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు అభ్యర్థులు స్వంత ఖర్చుపై హాజరు కావలెను. మరియు ఎన్నుకొనబడిన అభ్యర్థులకు ఎన్నికను గూర్చి తెలియ చేయబడును.

ప్రిన్సిపాల్

పుదుపులకు బలిసూదన: పెండ్లికన్న ముందు లేక పెండ్లి తర్వాత మీకు సంభవించిన నరముల బలహీనత లేక అందు వ్యాధులను గమనించి

శ్రీడా॥ దేశ్ ముఖ్
ఎల్ఎంఎంఎస్ సంప్రదించండిపూ రియోవ పంచదిహాందండి. నరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులో చికిత్స చేయబడును సమయం ఉదయం 9.00 నుండి 1.00 వరకు సాయంత్రం 4.00 నుండి 8-30 వరకు.

రూప్ క్లినిక్

దిల్ షాద్ టాకీస్ పక్కన మొదటిఅంతస్తు మలాన్ బజార్ రోడ్. హైదరాబాదు-అంప్. గమనిక: ఆదివారంకూడా తెరచియుండును.

గొంతులో అస్వస్థతా, దగ్గునుంచి వెంటనే ఉపశమనం...

వీసిలా

పలకల, ఆకుపచ్చని దగ్గు బిళ్ళలు

ప్రేక్షకుల ఆదరణ లభిస్తే నాటకరంగ పురోభివృద్ధి

హైదరాబాదు, డిసెంబర్ 14

"తెలుగు నాటక సమితి" సాంస్కృతిక కార్యవాలకు రవీంద్రభారతిలో ఇటీవల జరిగినప్పుడు సినీ దర్శకులు శ్రీ ప్రత్యగాత్మ, శ్రీ తిలక్, సినీ నటుడు శ్రీ రామకృష్ణ ముఖ్యఅతిథులుగా విచ్చేసారు.

శ్రీ తిలక్ ఈ సభలో మాట్లాడుతూ అనుభవులు రంగస్థలాలు నిర్మించుకొని సందేశాత్మకమైన ఇతివృత్తాలు ఉదాహరణకు ప్రధాని ఆర్థిక పథకాల వంటి ఇతివృత్తాలుగల నాటకాలను ప్రదర్శించాలని సూచించారు. ప్రతి నాటకానికి మొదలు విశ్వేశ్వర స్తుతి మానివేసి గురజాడ రచించిన "దేశమును ప్రేమించుమన్నా" లాంటి ప్రబోధ దేశభక్తి గీతాలను ఆలపించే సాంప్రదాయాన్ని ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు.

తెలుగు నాటక రంగానికి ప్రజాదరణ లేకపోవడం వల్ల పురోభివృద్ధి చెందలేకపోతున్నదని, తెలుగు నాటక రంగం దాదాపు దైన్యపు పరిస్థితిలో ఉన్నదని తెలుపుతూ ఇకనైనా ప్రజాదరణ పొందడానికి సమాజం వారు కలసికట్టుగా పరిశ్రమించాలని శ్రీతిలక్ ప్రత్యేగాత్మఉద్బోధించారు

తెలుగు నాటకరంగం తమిళ, బెంగాళీ మరాఠీ నాటకరంగాలస్థాయిని అందుకొని పురోభివృద్ధి చెందాలంటే తెలుగు ప్రేక్షకులు టిక్కెట్లు కొనుక్కొని నాటకాలను చూచినపుడే సాధ్యమౌతుందని "ఆంధ్రభూమి" న్యూస్ ఎడిటర్ హైదరాబాద్ ఫిలింక్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జి.ఎస్. వరదాచారి సూచించారు.

శ్రీ జి. చలపతిరావు సభకు అధ్యక్షత వహిస్తూ గత ఎనిమిది సంవత్సరాలలో సమితి నిర్వహించిన పురోభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

నాటక సమితి అధ్యక్షుడు శ్రీ డి. ప్రభాకరరావు సమితి వార్షిక నివేదికను సమర్పిస్తూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తర్వాత "యుగసంధ్య" మనుషులు-తత్వాలు అనే ఏకాంకలు, మిమిక్రీ, లలిత సంగీత కార్యక్రమాలు జరిగాయి.

సంప్రదింపులద్వారా దక్షిణాసియా సమస్య పరిష్కారం

రష్యా-ఆఫ్ఘన్ సంయుక్త ప్రకటన

కాబూల్, డిసెంబరు 14 (యు.ఎన్.ఐ)

దక్షిణఆసియా దేశాల మధ్య గల వివిధ సమస్యలను ఇతరుల జోక్యం లేకుండా పరస్పర సంప్రదింపుల ద్వారానే పరిష్కరించుకోవడం ఉచితమని రష్యా-ఆఫ్ఘనిస్తాన్ నాయకుల సంయుక్త ప్రకటనలో నిన్న పేర్కొన్నారు.

రష్యా అధ్యక్షుడు నికోలయ్ పాడ్‌గోర్నీ రెండు రోజుల పాటు ఆఫ్ఘనిస్తాన్‌లో పర్యటించిన అనంతరం ఉభయ దేశాల నాయకులు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం పేర్కొన్నారు.

గుజరాత్ ఎన్నికల్లో ఒకరి హత్య

నిపుణుల చర్చలు పూర్తి

అహమదాబాద్, డిసెంబర్ 14. (యు. ఎన్. ఐ.)

గుజరాత్ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జామ్‌నగర్ వద్ద పాలాయ పంచాయతీ అధ్యక్షుడు ఇబ్రాహీం కురేషీ హత్య ఒకటి జరిగింది. ఇద్దరువ్యక్తులు దగ్గర నుండి రివాల్వర్‌తో కాల్చారు.

పోలింగ్ జరుగుతుండగానే కాల్పులు జరిగినట్లు తెలిసింది.

ఇద్దరు అభ్యర్థుల మధ్య ద్వేషం ఈ కాల్పులకు దారితీసినట్లు చెప్తున్నారు. జామ్‌నగర్ జిల్లాపోలీసు సూపరింటెండెంటు వెంటనే పాలాయ చేరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

కలకత్తా: దేశప్రయోజనాలు, పత్రికా రంగం ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్స్‌పట్లహర్షాన్ని వ్యక్తం చేస్తూ భారతీయ చిన్న తరహా పత్రికల సమాఖ్య ప్రధానమంత్రికి ఒక టెలిగ్రాంను పంపింది.

* * *

న్యూఢిల్లీ: నాణ్యతగల ఆటోమోబైల్ పరికరాలను సరఫరాచేసే భారతీయ సంస్థలను ఎంపిక చేసుకోవడానికి ఇరాన్‌కు చెందిన ఒక సాంకేతిక బృందం జనవరి నెలాఖరున న్యూఢిల్లీ వస్తున్నది.

* * *

న్యూఢిల్లీ: ఆసియా-ఆఫ్రికా వ్యాయసంహా సంప్రదింపుల సంఘంలో వచ్చే ఏడాది జనవరి 1 నుండి మారిషస్‌కు పూర్తిస్థాయి సభ్యత్వం లభిస్తుంది. 1972 నుండి మారిషస్ ఈ సంఘంలో సహాయ సభ్యులుగా ఉంటున్నది. ఈ సంఘంలో ఇప్పుడు 27 దేశాలకు పూర్తిస్థాయి సభ్యత్వము ఉన్నది.

* * *

రాయపూర్: దేశంలో పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడానికి ఓరియంటల్ ఫైర్, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ నిశ్చయించింది.

* * *

మద్రాసు: తమిళనాడుసంస్థాకాంగ్రెస్ ధర్మదాయ ట్రస్ట్‌బ్యాంక్ లెక్కలనువిర్వహణ ట్రస్టీల నియామకం, లేదా తొలగించే విషయాలపై తమిళనాడు సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్‌ను వివరిస్తూ మద్రాసు హైకోర్టు నిన్న తాత్కాలిక నే మంజూరు చేసింది.

కంట్రోల్ వస్త్రాలధర హెచ్చించే సూచన

కేంద్ర వాణిజ్యమంత్రి చర్చో పాధ్యాయ వివరణ

కలకత్తా, డిసెంబర్ 14 (యు.ఎన్.ఐ)

కంట్రోలు వస్త్రాల ధరను పెంచే విషయం మరాతే కమిటీ నివేదిక అందిన అనంతరం పరిశీలించడం జరుగుతుందని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి.పి. చట్టోపాధ్యాయ ఇక్కడ అన్నారు.

కంట్రోలు వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్న మిల్లులు 30 శాతం సబ్సిడీని కోరుతున్న దృష్ట్యా కంట్రోలు వస్త్రాల ధరల నిర్ణయాన్ని గురించి పరిశీలించడానికి కమిటీని నియమించడం జరిగిందనీ, కమిటీ నివేదిక రెండు నెలల్లో లభించగలదనీ ఆయన చెప్పారు.

కొన్ని మిల్లులు కంట్రోలు వస్త్రాల ఉత్పత్తిని నిలుపుదల చేయడానికి అనుమతించడం కేవలం స్టాకుల అమ్మకానికి వీలు కలిగించడానికి మాత్రమేనని ఆయన అన్నారు. ప్రభుత్వ యాజమాన్యంలోని మిల్లులకుగాని ప్రైవేటు యాజమాన్యంలోని మిల్లులకు శాశ్వతంగా కంట్రోలు వస్త్రాలుఉత్పత్తి నిలుపుదలను అనుమతి నీయడం జరుగదని ఆయన అన్నారు.

అఖిలభారత ఉత్పత్తి దారుల సంఘం అర్ధ సంవత్సర సమావేశంలో ప్రసంగిస్తూ ప్రొఫెసర్ చట్టోపాధ్యాయపై వివరాలు చెప్పారు.

ఇలాగే కొనసాగి, లిబరల్ పార్టికి జాతీయ స్థాయిలో ఇదేశాతం ఓట్లు నీరసపడితే, దిగువ సభయైన ప్రతినిధుల సభలో ప్రధాని ప్రేజర్ పక్షానికి 87 సీట్ల మెజారిటీ లభిస్తుందని ఆస్ట్రేలియా జాతీయ వార్తా సంస్థ ఎ. ఎ. పి. పేర్కొన్నది. అతరువాత జరిగే సెనేట్ (ఎగువ సభ) ఎన్నికలలోకూడా ఇదే ఫలితాలు పునరావృత్తమైతే 45 ఏళ్ళ వయస్సుగల కొటీశ్వరుడు ప్రధాని ప్రేజర్ మూడేళ్ళ కాలం పదవిలో కొనసాగడం తథ్యం కాగలదు అతడు ప్రవచించిన ప్రైవేటు వ్యాపార విధానానికి దిగ్విజయమే కాగలదు.

భీమవరం మున్సిపాలిటీ
టెండరు నోటీసు

భీమవరం మున్సిపాలిటీ నీటి సరఫరా బిమి తము యీ దిగువ నుదహరించిన సామానులు సప్లయి బిమి తము ది. 24-12-75వ తేదీ సాయంకాలము 4.00 గంటల వరకు మునిసిపల్ ఆఫీసులో కమిషనరు వారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీలు టెండర్లు తీసుకొనబడును. షెడ్యూలు 13 రూ. 5-16లు మునిసిపల్ ట్రెజరీలో ది. 23-12-75వ తేదీలోపుగా చెల్లించి పొందవచ్చును. టెండరు డిపాజిటు చెల్లించిన వలనా టెండరుతో జతపర్చి టెండరు దాఖలు చేయవలెను.

వరుస నెం.	సప్లయి చేయు సరకు వివరము	చెల్లించవలసిన డిపాజిటు	సప్లయి చేయు కాలపరిమితి
1.	మెగ్గర్ – 1 నం.	రూ. 125/-	ఆర్డరు అందిన 7 దినములలో సప్లయి చేయవలెను.
2.	ఓమ్ మీటరు – 1 నం.		
3.	హ్యాండ్ డ్రిల్లింగు మిషను (పవరు) – 1 నం.		
4.	బ్లో ల్యాంపు – 1 నం.		
5.	టెంపి పైప్ – 1 నం.		

సం/- కె. సత్యనారాయణ
కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు
ఇన్‌ఛార్జి

వివాహాది శుభకార్యములకు
వలసిన సరికొత్త పట్టు చీరలకై
దర్శించండి
జూలూరి వీరేశలింగం
బనారస్ సిల్క్ హ్యాండ్లూమ్స్
జూలూరి మెన్షన్ దినపత్రిక దగ్గర
ఫోన్: 76545
"పట్టు చీరలకు పెట్టింది పేరు
జూలూరి వీరేశలింగం బనారస్ సిల్క్ హ్యాండ్లూమ్స్"

CENTRAL EMPLOYMENT EXCHANGE

Ministry of Labour
2A/3, Kundan Mansion, Asaf Ali Road,
New Delhi-110001

Advt. No. 22/75. Applications are invited through Employment Exchange for the following posts upto 27-12-75 on prescribed form which may be obtained, copied from the nearest Employment Exchange. Govt. servants should apply to Central Employment Exchange at the above address through proper channel.

SAFDARJANG HOSPITAL, NEW DELHI

1. One Senior Technician. Pay: Rs. 425-700. Age: 21-28 years. Qualifications: B.Sc. (Pharmacy). Experience in the manufacturing of intravenous solutions, their standardisation and assay at least for two years.

2. One Senior Resident (Registrar) in Anaesthesia. Pay: Rs. 650-710 plus P.G. Allowances @ Rs. 100 p.m. for P.G. Degree holders and Rs. 50 p.m. for P.G. Diploma holders and usual allowances. Age: 24-30 years. Qualifications: (i) M.B.B.S, (ii) P.G. Diploma/Degree in Anaesthesia. Desirable: Experience in Anaesthesia.

3. One Sr. Resident (Registrar) in Radiotherapy. Pay: Rs. 650-710 plus NPA @ Rs. 150 p.m. plus special pay @ Rs. 100 or Rs. 50 p.m. for Post-graduate degree or diploma holders respectively plus usual allowances. Age: 30 years. Qualifications: (i) M.B.B.S. (ii) D.M.R.T. or M.D. (Radiotherapy). Desirable: Experience in Radiotherapy Deptt.

4. One C.S.R. Asst. (For ST). Pay: Rs. 260-400. Age: 20-25 years. Qualifications: Matriculation or its equivalent with C.S.R. Training course with three years' experience in C.S.S.D. or a large hospital.

INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH, NEW DELHI

5. Five Technicial Assts. (Publication) (One each for SC & ST). Pay: Rs. 425-700. Age: 20-25 years. Qualifications: A degree preferably Master's degree in Agri., Vety. Science or subjects basic to these. Experience of editing and proof reading.

COLLECTORATE OF CUSTOMS, MADRAS

6. Twelve Preventive Officers Gr. 1 (O.G.) (Six for SC, Four for ST and Two for Ex-servicemen). Pay: Rs. 425-800. Age: 18-25 years. Qualifications: University Degree or its equivalent, *Physical Standard: Men:* Height — 162.56 cms; Chest fully expanded — 83.82 cms; Minimum expansion required — 5.08 cms; Stamina — 2,400 metres running in 12 minutes; Speed — 200 metres; Agility — Broad Jump; Strength — Shot Put *Ladies:* Height — 152.40 cms.; Weight — 47.63 kgs. Stamina — 1,200 metres running in 9 minutes; Speed — 100 metres. (*N.B.* Relaxation of 2.54 cms. in height and 2.27 kgs in weight is allowed in the case of ladies belonging to Gorkhas, Garhwalis, Assamese and members of SC/ST). (*N.B.* (i) Proficiency in Sports, N.C.C. will be added qualifications. (ii) women are also eligible. (iii) Physically handicapped persons are not eligible this being an executive post).

BADARPUR THERMAL POWER STATION, BADARPUR, NEW DELHI

7. Two Operators Gr. III (For ST). Pay: Rs. 260-350. Age: 20-25 years. Qualifications: Matriculate with I.T.I. Certificate in the trade of Fitter, Electrician and Air Conditioning and possessing 1½ years experience in a Thermal Power House.

DEPARTMENT OF FAMILY PLANNING, NEW DELHI

8. One Layout Artist. Pay: Rs. 425-700. Age: Upto 30 years. Qualifications: Diploma in Commercial Art with two years' practical experience in Advertising or other Commercial Art Studio of Govt. Department as an artist. Ability to prepare layouts of journals, news sheets and folders etc. and preparing or finishing illustrations, logos.

MINISTRY OF INFORMATION AND BROADCASTING, BOMBAY

9. Three Asst. Maintenance Engineers (One for SC). Pay: Rs. 425-700 plus upto three advance increments for deserving candidates and allowances as admissible according to rules. Total emoluments will be about Rs. 650 p.m. Age: Below 30 years. Qualifications: (i) Diploma in Mechanical, Electrical or Sound Engineering. (ii) Thorough Knowledge of maintenance and repairs of motion picture studio equipment and ancillary equipments as well as machinery. (iii) Matriculation or equivalent. (Desirable Degree in Physics.

RESEARCH AND DEVELOPMENT ESTT. (ENGRS), PUNE

10. One Chargeman Grade II (For SC). Pay: Rs. 425-700. Age: 18-35 years. Qualifications: Diploma in Civil Engg with two years' experience (experience can be relaxed at the discretion of the Selection Board).

HEALTH AND FAMILY PLANNING SERVICE, PONDICHERRY

11. One Technical Asst. (For ST). Pay: Rs. 425-700. Age: 18-30 years. Qualifications: (i) Matriculation or its equivalent. (ii) Health Inspector's or Sanitary Inspector's course passed. (iii) Pass in Advanced Course for Sanitary Inspectors.

12. Two Public Health Nurses (For SC/ST). Pay: Rs. 425-700 Age: 18-30 years. Qualifications: (i) Matriculation or its equivalent. (ii) Trained Nurses certificate and Midwifery certificate awarded by any of the Nursing Councils in India. (iii) Should have been registered as a Nurse and Midwife. (iv) Post-graduate Certificate or Diploma in Public Health Nursing.

NAVAL SCIENCE AND TECHNOLOGICAL LAB., VISAKHAPATNAM

13. Two Asst. Foremen (One for SC). Pay: Rs. 700-900. Age: 18-35 years. Qualifications. Degree in Engineering with one year's experience or Diploma in Engineering with four years' experience. Desirable: Experience in all departments of a workshop.

CENTRAL TASAR RESEARCH STATION, RANCHI (BIHAR)

14. Sr. Research Asst. (Arboniculture). Pay: Rs. 550-900. Age: Below 35 years. Qualifications: At least an M.Sc. degree in Botany/Agriculture or equivalent with two years' experience in Agronomy / Farm Management / Horticulture. Desirable: Research experience in Sericulture/Tasar Culture.

NAVAL HYDROGRAPHIC OFFICE, DEHRADUN

15. One Assistant Artist Retoucher. Pay: Rs. 425-700. Age: 35 years as on 1st Oct., 1975. Qualifications (i) Matriculation or equivalent qualification. (ii) (a) Diploma or Certificate in Commercial Art, Printing Technology, Lithography, or Litho Art Work awarded after at least two years' course or training. (b) Two years' experience as a Retoucher. *Or* Seven years' practical experience as a retoucher in Military Survey, Survey of India or other photolitho establishment of repute (For Ex-servicemen only).

WEAVERS SERVICE CENTRE, PANIPAT

16 One Carpenter. Pay: Rs. 260-400. Age: 23-33 years. Qualifications: Must be a professional carpenter. Experience in connection with the construction of handlooms and handlooms accessories will be preferred. (Preference will be given to SC/ST candidate).

COMBAT VEHICLES RESEARCH AND DEV. ESSTT., MADRAS

17. One Asst. Foreman (For SC) Pay: Rs. 700-900. Age: 18-35 years. Qualifications: Degree in Mechanical Engg. with one year experience or Diploma in Mechanical Engg. with four years' experience (Experience can be relaxed).

18. One Junior Scientific Asst., Gr. II (For ST). Pay: Rs. 380-560. Age: 18-35 years. Qualifications: Diploma in Engineering.

19. One Draughtsman Gr. III (For ST). Pay: Rs. 330-560. Age: 18-35 years. Qualifications: Recognised Diploma / Certificate in Draughtsmanship (Mech.) with one year's experience. Desirable: Diploma in Engineering.

20. Three Tracers (For ST). Pay Rs. 260-430. Age: 18-25 years. Qualifications: Matriculation or equivalent with one year's experience in tracing. Desirable Diploma in Engineering or Certificate in Draughtsmanshin (Mech.)

PUBLICATION DIVISION, NEW DELHI

21. One Clerk Grade II (Punjabi) (For SC). Pay: Rs 260-400. Age: 18-25 years Qualifications: (i) Matriculation or equivalent examination. (ii) Minimum speed of 30 w.p.m. in Punjabi typewriting.

SOLID STATE PHY. LAB., LUCKNOW RD., DELHI

22. One Senior Scientific Asst. Pay: Rs. 550-900 Age: 18-35 years. Qualifications: Degree in Engineering (Electronics) or equivalent with one year's experience. *Or* M. Tech. (Electronics).

T.A. for SC/ST candidates as admissible for interview, if called. Upper age limit relaxable by 5 years for SC/ST and for ex-servicemen etc. as per rules. Separate applications required for each post, quoting Advertisement No. and S. No. of the post.

INSTRUMENTS RESEARCH AND DEVELOPMENT ESST., DEHRADUN

23. Six Junior Scientific Asstts, Gr. I (Two for SC and One for ST). Pay: Rs. 425-700. Age: Below 35 years. Qualifications: *For two posts* (Unreserved—Degree in Mechanical Engineering. *For one post* (Unreserved — Degree in Electrical Electronics Engineering. *For two posts* (For SC) — M.Sc. (Phys. or Maths or Electronics). *For one post* (For ST) — M.Sc. (Physics or Maths or Electronics).

NATIONAL INSTITUTE OF FAMILY PLANNING, NEW DELHI

24. One Junior Stenographer (For SC). Pay: Rs. 330-560. Age: 18-30 years. Qualifications: (i) Matriculation or its equivalent. (ii) English shorthand/typewriting at the speed of 80 and 40 w.p.m. respectively.

MINISTRY OF LABOUR, NEW DELHI

25. Ten Lady Doctors (Specialist Gr. II). Pay: Rs. 1100-1800 with the following rate of non-practising allowance: 1 to 3 stages — Rs. 300 p.m., 4 to 6 stages—Rs. 350 p.m., 7 to 9 stages — 400 p.m. 10 to 12 stages — Rs. 450 p.m., 13 to 14 stages — Rs. 500 p.m. Age: 45 years. Qualifications: (i) Recognised medical qualifications included in the First or Second Schedule or Part II of the Third Schedule to the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate Degree qualification in Obstetrics and Gynaecology and at least three years' work in a responsible position connected with the speciality or Post-graduate Diploma qualification and at least five years' work in a responsible position connected with the speciality. Place of work — Dhanbad, Asansol, Mahendragarh, Karma, Chora, Naisarai Phusro, Ramagundam, Jamai, Katras. (Posts are transferable).

WEAVERS SERVICE CENTRE, MEERUT

26. One Dyer. Pay: Rs. 110-180 (Pre-revised). Age: 23-30 years. Qualifications: Middle School std. or equivalent. Should have not less than five years' experience in dyeing in a reputed Dye House or in Weavers Service Centres or should be a Diploma holder in Dyeing or in Handloom Technology with at least two years' experience in dyeing.

27. One Sizer. Pay: Rs. 260-400. Age: 23-30 years. Qualifications: Middle school std. or equivalent. Should have at least five years' experience in sizing warp, yarn as well as drawing and beaming of warps. Hereditary artisans with experience in siding and in preparing warps will be given preference.

28. One Printer. Pay: Rs. 130-300 (Pre-revised). Age: 18-28 years. Qualifications: (i) Middle school standard or equivalent. Should have three years' experience in Block or Screen Printing in a reputed Printing Factory or in the Weavers Service Centre or such recognised Institution. Or (ii) Should be a diploma holder in Dyeing or Printing or in Handloom Technology of a recognised institute with at least two years' practical experience in Block or Screen printing Knowledge of dyeing will be considered as an additional qualification for preference.

29. Two Occupational Attendants. Pay: Rs. 210-290. (Drawal of Pay beyond the stage of Rs. 250 will be subject to passing the prescribed trade test). Age: 18-25 years. Qualifications: Able to read and write in a regional language. *For Dyeing Shed* — Must have general experience in auxiliary work in a dyeing shed including cleaning of vessels and keeping the dyeing shed clean. *For Weaving Shed* — Must have general experience in auxiliary work in handloom weaving shed particularly in warp & weft winding with various types of yarn like cotton, silk, wool and rayon etc. Should be able to render assistance to weavers for enabling them to weave different types of fabrics.

30. One Warner. Pay: Rs. 260-400. Age: 18-25 years. Qualifications: Must have workable knowledge of various processes in Handloom Weaving and special knowledge and experience in preparation of warp by various methods. Experience in operating sectional warping machines will be preferred. (*N.B.* Preference will be given to SC/ST candidates).

davp 75/432

తిమోర్ నుండి వైదొలగాలని జకార్తాకు సమితి ఆదేశం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 14 (ఎ.పి.)

పోర్చుగీసు తిమోర్ నుండి ఇండోనేషియా తన చేతులను తక్షణం ఉపసంహరించుకోవాలనికోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మొన్న ఒక తీర్మానం ఆమోదించింది.

తిమోర్ ప్రాదేశిక సమగ్రతను, అక్కడి ప్రజలకుగల స్వయంనిర్ణయాధికారపు హక్కును కాపాడేందుకు క్షేత్రస్థాయిలో ఎల్పర్చర్యలు గైకొనాలనికూడా అసెంబ్లీ ఆ తీర్మానంలో కోరింది. 144 సభ్యదేశాలుగల జనరల్ అసెంబ్లీలో తీర్మానానికి అనుకూలంగా 72 వోట్లు వ్యతిరేకంగా ఎనిమిదోట్లు వచ్చాయి. 43 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

తీర్మానాన్ని వ్యతిరేకించిన దేశాలు ఇండియా, ఇండోనేషియా, ఇరాన్, ఇరాక్, మలేషియా, బెనిన్, పిలిప్పీన్స్, క్వాటార్, సౌదీ అరేబియా, థాయిలాండ్, బ్రిటన్, అమెరికాలేకాక పెక్లు వచ్చిన యూరప్ రాజ్యాలు ఈ వోటింగ్‌లో తటస్థ పైఖరి అవలంబించాయి.

ఇండోనేసియా రాయబారి ఖండన

జనరల్ అసెంబ్లీ కోర్కెను ఇండోనేషియా రాయబారి అస్వీకరిస్తూ తిరస్కరించాడు. తిమోర్ లోని వాస్తవ పరిస్థితికి అసెంబ్లీ తీర్మానం పూర్తి విరుద్ధంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

తిమోర్ సమస్యపై గురువారం సమావేశం కావల్సిన భద్రతామండలి సమావేశం రద్దయినదని రాయబార వార్తాసంస్థ పేర్కొనింది.

నగర పోలీస్ కమిషనరుగా కె. ఎస్. శ్రీనివాసన్

హైదరాబాద్, డిసెంబర్ 14

నేరపరిశోధకవిభాగం డి. ఐ. జి గా ఉంటున్న శ్రీ కె. ఎస్. శ్రీనివాసన్ త్వరలో నగర పోలీస్ కమిషనర్‌గా అధికార బాధ్యతలు స్వీకరిస్తారు.

ప్రస్తుతకమిషనర్ శ్రీ పి.వి.జి. కృష్ణమాచార్యులు స్పెషల్ పోలీస్‌బెటాలియన్ డి. ఐ. జి గా నియమితులైనందున శ్రీ శ్రీనివాసన్ ఆరవస్థానంలో ఈ క్రొత్త అధికార బాధ్యతను స్వీకరిస్తున్నారు.

అలాగే నేరపరిశోధకవిభాగం పోలీస్ సూపరింటెండెంటు శ్రీ కె. విజయరామారావు డి. ఐ. జి. (ఇంటలిజెన్స్) గా ప్రమోషన్‌పొందారు. సరంలోనిస్పెషల్ బ్రాంచి డిప్యూటీ పోలీస్‌కమిషనర్ శ్రీ పి. జగన్మోహన్ అగ్నిమాపకశాఖ డైరక్టరుగా (డి. ఐ. జి హోదా) నియమితులయ్యారు.

కర్నూల్‌లోని పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. శ్రీనివాసరావు గుంటూరు డి. ఐ. జి గా నియమితులయ్యారు. ప్రకాశంజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. నారాయణస్వామి హైదరాబాద్ సివిల్ డిఫెన్స్, ఎమర్జన్సీరిలీఫ్‌ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్‌గా (డి.ఐ.జి హోదా) నియమితులయ్యారు. మొదటిస్థానంలో ఉండిన శ్రీ జి. ఎస్ రెడ్డి రాష్ట్రపారిశ్రామిక రక్షణదళాల ప్రత్యేక అధికారిగా బదిలీ అయ్యారు.

నగరంలో సినిమా పొటల పోటీలు

హైదరాబాద్, డిసెంబర్ 14

ఏ. జి ఆఫీసు తెలుగు నాటక సమితి ఈ నెలాఖరులో సినిమా పాటలపోటీలు నిర్వహించనున్నది. సమితి కార్యదర్శి శ్రీ డి. పద్మాకర్‌కు వ్రాసి వివరాలు తెలుసుకోవచ్చు.

వ్యయ కర్తనంవల్ల గుజరాత్‌కు 54 కోట్లు ఆదా

మద్రాసు, డిసెంబరు 14

గుజరాత్‌లో జనతాప్రభుత్వం గత ఐదుమాసాల హయాములో గైకొన్న పొదుపు చర్యలవల్ల 54కోట్ల రూపాయలు ఆదాచేసిందని ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ చెప్పారు.

మంత్రులు తమవేతనాల్లో పదిశాతం తగ్గించుకున్నారు. కార్యాలయాల్లో విలాస గృహాల్లో ఎయిర్‌కండిషన్ యంత్రాల వినియోగం మానుకున్నారు. ప్రభుత్వోద్యోగుల సంఖ్య తగ్గించారు.

పన్నెండుశాతం వడ్డీపెట్టి బ్యాంకులనుండి తీసుకొంటున్న మొత్తాన్ని 70 కోట్లనుండి 16 కోట్లవరకు తగ్గించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

అకాడెమీపాఠ్య గ్రంథాల ధర తగ్గించాలి

సమీక్షా సంఘానికి ప్రొఫెసర్ సూచన

తిరుపతి, డిసెంబర్ 14 (పి. టి. ఐ)

రాష్ట్రప్రభుత్వం నియమించిన తెలుగు అకాడెమి సమీక్షాసంఘం మొన్న ఇక్కడ సమావేశమై, జాతీయంచేసిన పాఠ్యగ్రంథాలపై ప్రొఫెసర్, లెక్చరర్లు ప్రిన్సిపాళ్ల అభిప్రాయాలను సేకరించింది.

పుస్తకాలధరలు తగ్గించాలని, భాషను ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ప్రత్యేక పదాలను సులభతరంచేయాలని ఈ సందర్భంగా సూచనలు వచ్చాయి.

కుక్కలకు కుటుంబ నియంత్రణ

మద్రాసు, డిసెంబరు 14 (యుఎన్ఐ)

కుటుంబ నియంత్రణ జంతువులకు కూడా వ్యాప్తిస్తున్నది. ఈ నెల 7వ తేదీన జరిగిన జంతు సంక్షేమం బోర్డు సమావేశంలో జంతువులలోను కుటుంబనియంత్రణ కోసం ప్రయోగాత్మకమైన పథకం అమలు పరచడానికి నిర్ణయించుకుంది.

ఈ పథకం కింద బెంగుళూరులోని జీవకారుణ్య సంఘం బెంగుళూరు మునిసిపల్ కార్పొరేషన్ డాగ్‌స్క్వాడ్ పట్టుకున్న యజమానులు లేని, జబ్బులేని కుక్కలను తీసుకొని, వాటికి సంతతి లేకుండా చేయడానికి శస్త్రచికిత్సలు చేసి ప్రయోగాలు చేస్తారు.

భారత-శ్రీలంక మధ్యమైక్రోవేవ్‌కు ద్వారావార్తాప్రసారం

మద్రాసు, డిసెంబరు 14 (యు.ఎన్.ఐ)

భారత-శ్రీలంక మధ్య మైక్రోవేవ్‌కు విదానంద్వారా వార్తా ప్రసార సౌకర్యాలు ఏర్పాటునకై సాంకేతిక విషయాల పరిశీలన పూర్తిఅయింది.

ఈ విషయంలో శ్రీలంక సాంకేతిక బృందం భారత తంతితపాలాశాఖ నిపుణులతో చర్చలు పూర్తిచేసింది.

టెలివిజన్ ప్రసార సౌకర్యాలతో సహా మొత్తం 960 వార్తా ప్రసార మార్గాలలో ఈ మైక్రోవేవ్‌కు ప్రసార సౌకర్యం ఏర్పాటు చేయడానికి నిపుణులు నిర్ణయించారు.

పౌలం పనులు

ఎలుకల నివారణ

జిల్లా వరి పైరు కంకిదశలో వున్న ప్రాంతాలలోనూ, రబీ వరి నారుమళ్లు పోసిన ప్రాంతాలలోనూ ఎలుకల నివారణ విషయమై అవసరమైన జాగ్రత్తలుకోరవాలి. ఎందుకంటే పైరు కంకి దశలో వున్నప్పుడు ఇవి కంకులను కొరికి వేసి బొరియల్లోకి ఈడ్చుకొని పోయి పైరుకు నష్టం కలుగచేస్తాయి. అదే విధంగా నారు మొక్కలను కత్తిరించి వాటిని బొరియల్లోకి ఈడ్చుకొని పోయి నష్టం కలుగచేస్తాయి. కాబట్టి జిల్లా వరి పైరు కంకి దశలో వున్న బోట్లు, అదే విధంగా రబీ వరి నారు మళ్లు పోసిన ప్రాంతాలలోనూ ఈ ఎలుకల నివారణ కార్యక్రమాలను చేపట్టడం అవసరం. ఎలుకలను నివారించడానికి "జింక్‌ఫాస్ఫైడ్" మందును ఆహారంలో కలిపి ఎరగా పెట్టవచ్చు. "అల్యూమినియం ఫాస్ఫైడ్" బిళ్లలను ఎలుకల బొరియల్లో వేసి కూడా వీటిని అరికట్టవచ్చు. అయితే ఎలుకల నివారణ కార్యక్రమాన్ని విడి విడిగా చేపట్టే దాని కంటే సామూహికంగా చేపట్టటం లాభదాయకంగా వుంటుంది.

ఎ. జి. ఆఫీసు వద్ద రాకపోకలు

హైదరాబాద్, డిసెంబర్ 14

హైదరాబాద్‌లోని అకౌంటెంటు జనరల్ ఆఫీసు ముందుల సిగ్నల్ లైటు పిగ్గరినుండి నిజాం క్లబ్ లోపలికి ప్రవేశించే గేటువరకు ఆర్.టి.సి. బస్సులు తప్ప ఇతర వాహనాలేవీ ఎడమవైపు అలవరాదని నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వు చేశారు.

ఈ ఉత్తర్వు వెంటనే అమలుకు వస్తుంది.

సహాయనిధికి లఘు పరిశ్రమల కార్పొరేషన్ సిబ్బంది విరాళం

న్యూఢిల్లీ డిసెంబర్ 14 (యు.ఎన్.ఐ)

ప్రధాని మంత్రి జాతీయసహాయనిధికి లఘు పరిశ్రమల కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కె.ఎన్. నర్సూ 7 వేలరూపాయలను బహూకరించారు. ఈ ధనాన్ని ఆయన చెక్కురూపంలో నేడు ప్రధానికి అందచేశారు.

నత్తగుల్లల ఎగుమతి

తిరువనంతపురం, డిసెంబర్ 14

భారతదేశం నుండి నత్తగుల్లల మాంసం విదేశాలకు ఎగుమతి చేయటానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

అమెరికా, యూరప్ దేశాలలో ఈ నత్తగుల్లల మాంసానికి మంచి గిరాకీ ఉంది.

విదేశాలలో ప్రస్తుతం నత్తగుల్ల మాంసం కిలో 35 రూపాయలున్నది.

రాయలసీమ అభివృద్ధికి అధిక ప్రాధాన్యానికై విజ్ఞప్తి

అనంతపురం, డిసెంబరు 14

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రెండేండ్ల అభ్యుదయ పరిపాలనసుగురించి ప్రస్తుతించుటకు జిల్లా కాంగ్రెసు కమిటీ సమావేశం 10 రోజున అనీపు భవనములో జరిగింది. జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, శాసన సభ్యులు అయిన శ్రీ పి. వెంకటనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ధారాళంగా ప్రసంగించారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నాయకత్వాన రాష్ట్రము సాధించిన విజయాలు మొత్తం దేశంపైనసే పనరాష్ట్రం అభివృద్ధిని ఉజ్జ్వలచేశాయని శ్రీ అభివర్ణించారు అన్నారు.

మన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నాయకత్వాన ఈ రెండేండ్లలో సాధించిన విజయం—కాలం తక్కువే కావచ్చు కాని వేగం చాల గొప్పదన్నారు. నదీ జలాల తగాదాలను ప్రక్క రాష్ట్రాలలో పరిష్కరించుకొని ఒక ఒప్పందానికి రావడం మన ముఖ్యమంత్రితో చెప్పినన్నారు. వెనుకబడిన కులాలకు, జాతులకు, మహిళలకు కూడా పైనాన్సు కార్పొరేషనులు యేర్పాటు చేయడంవంటి పనులు. ప్రణాళిక కార్యక్రమానికి అదనంగా 50 కోట్లు సంపాదించడం ముఖ్యమంత్రి నాయకత్వానికే సాధ్యమయిందన్నారు.

వెనుకబడిన వర్గాల నాయకుడు శ్రీ వి. రామన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెనుకబడిన వర్గాలకు ఆశాజ్యోతి వంటి వారనీ, దేశంలో యే రాష్ట్రములో కూడా షెడ్యూలు కులాలకు, షెడ్యూలు జాతులకు, వెనుకబడిన వర్గాలకు పైనాన్సు కార్పొరేషనులు స్థాపించడం జరుగలేదని ముఖ్యమంత్రి వెంగళరావు నాయకత్వాన మన రాష్ట్రములో మాత్రమే జరిగిందన్నారు.

ఈ మహిళా సంవత్సరములో మహిళలకు కూడా పైనాన్స్ కార్పొరేషన్ స్థాపించడం విశేషమన్నారు. పేదలకు భూములు పంచడం, ఇండ్ల స్థలాలు పంచడం ఎక్కువగా శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా వున్న రెండేండ్లలోనే జరిగిందన్నారు.

యువజన నాయకుడు శ్రీ వి. టి. యర్. యన్. చౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నాయకత్వాన రాష్ట్రము పురోగమించడం నిజమైనప్పటికిని రాయలసీమకు అన్యాయం జరిగిందని చెప్పకతప్పదన్నారు. ఆరు సూత్రాల పథకం క్రింద తెలంగాణా, రాయలసీమ, సర్కారులకు నిర్ణయించిన నివృత్తి నరియే నదికారని, రాయలసీమ తెలంగాణా కంటే ప్రకృతి పైపరిస్థితుల వల్ల చాలా వెనుకబడిందని ఈ కేటాయింపును మార్చి రాయలసీమకు ప్రాముఖ్యతనివ్వాలనీ అన్నారు.

తర్వాత జిల్లాకమిటీమీటింగులకు జిల్లాలోని శాసనసభ్యులు 14మందిలో ముగ్గురు మాత్రమే హాజరైనారనీ, వార్డు మెంబరు మెంబర్లు రాలేదనీ, ఇంకా అనేక మంది జిల్లాకమిటీసభ్యులు హాజరుకానివిషయం ఎత్తిచూపించి ఈ అలసత్వాన్ని నిరసించాలన్నారు.

శాసనసభ్యులు శ్రీ అనంతవెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీవెంగళరావు నాయకత్వాన్ని వ్యతిరేకించానే కాని తర్వాత ఆయనలో వారి పనితీరు కనిపించిందన్నారు. తెలుగు జాతి సమైక్యతను శ్రీ వెంగళరావుకూడా నారన్నారు. ఇది చాలా గొప్ప విషయమన్నారు. శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20 అంశముల ఆర్థిక కార్యక్రమాన్ని పట్టుదలతో అమలుపరచుగుతున్నారని, తక్కువ కాలంలోనే గొప్పగా సాధించడం జరిగిందన్నారు. వారి నాయకత్వాన్ని బలపరచి, 20 సూత్రములకార్యక్రమాని విజయవంతం చేయు లకు అందరూ పాటుపడాలన్నారు.

ఉపాధ్యక్షులు శ్రీ బి. గోపాలకృష్ణ మాట్లాడుతూ శ్రీ వెంగళరావు ఇదివరకు ఇక్కడి చెప్పినట్లుగా ప్రభుత్వం పడుగు లిడుతూవుండే కార్యక్రమాలు వెనుకబడి వుండడం జరుగుతున్నదన్నారు.

ఇందిరాగాంధిప్రకటించిన కార్యక్రమం అమలు జరుగుతూలో యెదురవుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలంటే మనం ప్రజలవద్దకుపోయి గమనించాలన్నారు. పెట్టిదాకరి మాన్పించడం జరిగింది. భట్టం పెచ్చింది. కాని పేద ప్రజలకు అప్పులుపుట్టడంలేదు. మాటలో రియంవల్ల అప్పులు పుట్టడంలేదు. కాని ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకునేటట్లు చేయాలిన అవసరముందన్నారు. ప్రజల అసంతృప్తి యే విధంగా వున్నదో కార్యకర్తలు గుర్తించి నివారణకు పాటుపడాలన్నారు. ఉద్యమాలు ప్రతిపక్షం చేతుల్లోనికి పోకుండా మనమే చొరవ తీసుకొని పరిష్కరించాలన్నారు.

శ్రీ భాదాహుసేన్, శ్రీ ఈశ్వరయ్యకూడా శ్రీవెంగళరావు నాయకత్వాన్ని అభినందించారు.

శ్రీ వెంకట నారాయణ ప్రసంగిస్తూ వ్యక్తిగత కేడాప్రాయాలు నడ్యులలో వున్న సమిష్టిగాకార్యరంగములోముందుకు సాగిలన్నారు. ముఖలలో సరమత మవుతూవుంటే పైవారి దృష్టిలో చులకనై పోగలమని పనులు సాధించుకొనుటకు ఐక్యత అవసరమన్నారు.

కార్యదర్శి శ్రీ యన్. శివశంకర్ వందన సమర్పణచేస్తూ శ్రీ వెంగళరావు మైనారిటీ వర్గాలకు పెన్షనివంటి వారని వారికి దీర్ఘాయురారోగ్యం కలుగాలని దేవుని ప్రార్థించారు.

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నాయకత్వానికి అభినందనలు తెలియజేస్తూ తీర్మానించారు.

తర్వాత స్వాతంత్ర్య పోరాటములో ఆరునెలల కంటే తక్కువకాలం జైలు అనుభవించిన స్వాతంత్ర్యయోధులకుకూడా జీవనభృతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానం ఆమోదించారు.

స్త్రీల ఆరోగ్యంపై ఢిల్లీలో సెమినార్

న్యూఢిల్లీ, డిసెంబరు 14 (యు. ఎన్. ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ నెల 28నన్యూఢిల్లీలో స్త్రీలఆరోగ్యంపై జరిగే సెమినార్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. అంతర్జాతీయ మహిళా సంవత్సరపు కార్యక్రమాలలో ఒక భాగంగా ఈ సెమినార్ జరుగుతుంది. భారతీయ వైద్య పరిశోధన ఆకాడెమీలు ఈ సెమినారను నిర్వహిస్తున్నారు.

పరిశ్రమలలో పనిచేసే స్త్రీలసమస్యలు కేన్సరు, గుండెజబ్బులు, దాలికల ఆరోగ్య సమస్యల గురించి ఈ సెమినార్‌లో చర్చిస్తారు.

పశ్చిమాసియాలో శాంతి సేనల ప్రతినిధి

న్యూయార్క్, డిసెంబరు 14 (పి.టి.ఐ)

పశ్చిమాసియాలో సమితి శాంతిసేనల సమాచార ప్రతినిధిగా భారతజాతీయుడైన ఐక్యరాజ్య సమితి అధికారి శ్రీ భాయాచంద్ ఏడేల్‌ను నియమించారు. ఈయన సమితి కార్యాలయంలో సమాచార విభాగం అధికారిగావని చేశారు. ఈయనను ఇజ్రాయిలు ఈ జిప్టు ఇజ్రేల్ మధ్యగల శాంతిసేనల ప్రతినిధిగా ఇస్రాలియాలో నియమించారు. శ్రీ భాయాచంద్ ఏడేల్ భారతజాతీయుడు ఆయన పిఐబీలో జన్మించారు.

రామన్నపేటలో మానవ హక్కుల దినోత్సవం

రామన్నపేట, డిసెంబర్ 14

రామన్నపేట తాలూకాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 10న మానవహక్కుల దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. కళాశాల తెలుగు పండిత్ శ్రీ రంగారెడ్డి పరిశోధకుడు విద్యార్థులు ప్రసంగించారు. మానవ హక్కులపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు.

'కార్యదక్షుడు వెంగళరావు'

శ్రీకాకుళం సభలో రాఘవదాసు ప్రశంస

శ్రీకాకుళం, డిసెంబర్ 14

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కార్యదక్షుడని, తన రెండేళ్ల పరిపాలనలో రాష్ట్రం అన్నిరంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించినదని శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ త్రిపురనేని రాఘవదాసు పేర్కొన్నారు.

ఇటీవల శ్రీకాకుళంలోగల బాపూజీకళామందిర్‌లో ఇటీవలజరిగిన ముఖ్యమంత్రి అభినందనసభలో ప్రసంగిస్తూ ఆయన శ్రీ దాసే పల్లి రాజగోపాలరావు, మాజీ మంత్రి తూటాసంస్థానం, మాజీమంత్రి ఇక్కడి లాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో మన రాష్ట్రం ప్రగతిపథంలో ఉన్నదని పేర్కొన్నారు. శ్రీయుతులు చిగురుపల్లి శ్యామలరావు, ఉప్పాడ పరమదాసు, కళికోట నారాయణరావు డి. కొండలరావు, పి. అప్పారావుస్వామి ప్రభృతులు మాట్లాడుతూ ప్రసంగించారు. శ్రీ డి. గణపతిరావు వందన సమర్పణచేశారు.

తమిళనాడు సంస్థా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

మద్రాసు, డిసెంబర్ 14 (పి.టి.ఐ)

ఇక్కడ సమావేశమయిన సంస్థా కాంగ్రెస్ కార్యవర్గం మొన్నటా రమేశ్ నాయకుడు సంస్థా కాంగ్రెస్ వ్యవహారాల చర్చకే వినియోగించి శ్రీ పి రామచంద్రన్ అధ్యక్షుడుగా 17 మంది సభ్యులతో ఒక అడ్‌హాక్ కమిటీని నియమించింది.

సంస్థా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మనూభాయిపటేల్ నిన్నటి చర్చల తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ రామచంద్రన్ అవసరమైనప్పుడు తగిన చర్య తీసుకొనడానికి కార్యవర్గం అధికారమిచ్చిందని అన్నారు.

ఢిల్లీలో రాజాజీ స్మారక చిహ్నం త్వరలో ఏర్పాటు

మద్రాస్, డిసెంబరు 14 (యు. ఎన్. ఐ)

స్వర్గీయ చక్రవర్తుల రాజగోపాలాచారి స్మారక చిహ్నాన్ని ఢిల్లీలో త్వరలో ఏర్పాటుచేయనున్నట్టు స్వతంత్రపార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎమ్. మహాని ఇక్కడ వెల్లడించారు.

'కనకపుష్యరాగం' నాటకానికి నెల్లూరు పోటీలో బహుమతి

నెల్లూరు, డిసెంబర్ 14

నెల్లూరు టౌన్‌హాలులో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రిక్రియేషన్ క్లబ్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రెండు రోజులపాటు సాంస్కృతిక వార్షికోత్సవాలు జరిగాయి. శాసనసభ్యులు శ్రీ ఆర్. చిన్నపరెడ్డి వార్షికోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి "కల్యాణజ్యోతి" వెలిగించి సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ఎస్పీ అధ్యక్షులు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి వార్షికోత్సవ సందేశను ఆవిష్కరించారు. రోడ్డు రవాణా సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఎం. ఆర్. దాసి అతిథులను స్వాగతం చేశారు.

ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో సుమారు ఐదు వందల మంది కళాకారులు పాల్గొని నాలుగు నాటకాలు, ఎందరెన్నో ఏకాంకికలు, ఇవేకాక ఏకపాత్రాభినయాలు, ప్రదర్శించారు. సంగీత, నృత్య, వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు రోజు సభకు చిన్నతరహా నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ శ్రీ పి. నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు రవాణాసంస్థ జనరల్ మేనేజరు శ్రీ అజిత్‌సింగ్ సభలో ప్రసంగించారు.

ఈ సాంస్కృతిక కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్‌వారు ప్రదర్శించిన "కనకపుష్య రాగం" నాటకానికి ప్రథమ బహుమతి, విజయవాడ డివిజన్ వారు ప్రదర్శించిన "రంగు వెలసిన బొమ్మ"కు ద్వితీయ బహుమతి లభించింది. విశాఖపట్టణం డివిజన్‌వారు ప్రదర్శించిన "ఒకే కీచం వెలిగింది" ఏకాంకికకు ప్రథమ బహుమతి, పశ్చిమ గోదావరి జిల్లా డివిజన్‌వారు ప్రదర్శించిన "అసిధార" ఏకాంకికకు ద్వితీయ బహుమతి లభించింది. శ్రీ వై. వెంకటేశ్వరరావు వ్రాసిన "ఇవే మా జీవితాలు"కు ఉత్తమ రచనకు బహుమతి లభించింది. శ్రీ కె. సూర్య ప్రకాశరావు వ్రాసిన "కులం"కు ద్వితీయ ఉత్తమ రచన బహుమతి లభించింది.

శ్రీ ఎస్.ఎస్. వివేకానంద ప్రదర్శించిన "దైవ దర్శనం" ఏకపాత్రాభినయానికి ప్రథమ బహుమతి, శ్రీ డి. కుప్పయ్య ప్రదర్శించిన "దాణ క్య" ఏకపాత్రాభినయానికి ద్వితీయ బహుమతి లభించింది.

"వరూధిని" ఏకపాత్రాభినయం చేసిన డి. వీలకు ప్రథమ బహుమతి "భర్తలు మారాలి" ఏకపాత్రాభినయం చేసిన తెయ లక్ష్మీదాస్‌కు ద్వితీయ బహుమతి లభించింది. శ్రీ పి. పుల్లయ్య ప్రదర్శించిన "జాంబరి" నృత్యానికి ప్రథమ బహుమతి, శ్రీ ఎస్. అంగయ్య ప్రదర్శించిన "శివతాండవం" కు ద్వితీయ బహుమతి లభించింది. వాద్య సంగీతంలో శ్రీ కొడే సాహెబ్‌కు ప్రథమ బహుమతి, శ్రీ కె.కె. సుధాకర్‌కు ద్వితీయ బహుమతి లభించింది. లలిత సంగీతంలో శ్రీ డి. కుల్లాయప్పకు ప్రథమ బహుమతి, శ్రీ ఎస్. మంగపతిరావుకు ద్వితీయ బహుమతి లభించింది. మహిళలలో శ్రీమతి ఎ. సత్యవతి దేవికి ప్రథమ బహుమతి, శ్రీమతి ఎ. సత్యవతి దేవికి ద్వితీయ బహుమతి లభించాయి. శాస్త్రీయసంగీతంలో శ్రీ పి. కృష్ణమూర్తికి ప్రథమ బహుమతి, ఎస్. మంగపతిరావు ద్వితీయ బహుమతి లభించింది. మహిళలలో శ్రీమతి ఎ. సత్యవతీదేవికి ప్రథమ బహుమతి శ్రీమతి ఐ. పాపకు ద్వితీయ బహుమతి లభించింది.

డివిజనల్ చాంపియన్‌షిప్‌ను హైదరాబాద్ విభాగం గెలుచుకుంది.

తెలుగు సాహిత్య అకాడెమీ అధ్యక్షుడు శ్రీ కేతవరపు గోపాలరెడ్డి వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రిక్రియేషన్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్.పి.ఎస్ రామస్వామి వందన సమర్పణ చేశారు.

దేశంలో 2 లక్షల చౌక డిపోలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (పి.టి. ఐ)

ప్రస్తుతందేశంలో రెండులక్షల 13వేల చౌకదుకాణాలు, వినియోగదారుల సహకారసంఘాలుఉన్నట్టు నిన్నపార్లమెంటులోనే ఒక అధికార ప్రకటనవలనతెలుస్తున్నది.

ఈ చౌకధరపోలవలన మొత్తం నాలుగున్నర కోట్ల మంది ప్రయోజనం పొందుతున్నారని ఆ ప్రకటన పేర్కొంటుంది. పీటీలబొగ్గును పంపిణీచేసేది ఆరువేలు. కిరోసిన్ అంపకాలేవి 28 వేలు. కంట్రోలు వస్త్రాలను ఇచ్చేవి 28 వేలు. కాగా మొత్తంచౌక డిపోలో 75 శాతం గ్రామీణ ప్రాంతాలలోనే ఉన్నాయి.

టి. ఎ. పెంచాలని వి. డి. వోల విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 14 (యు.ఎన్.ఐ)

గ్రామీణ్యులయిన కాపులకు ఇచ్చే నిర్ణీత ప్రయాణ కర్యాన్ని కనీసం 30 రూపాయలకు పెంచాలని, ఆయకట్టు అభివృద్ధి ప్రాంతంలో పనిచేస్తున్న వారికి ఇచ్చే భత్యం డెప్యుటేషన్ అలవెన్సు మంజూరు చేయాలని రాష్ట్ర గ్రామీణ్యులయిన అధికారుల సంఘం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ప్రయాణ కర్యం పెంచే విషయాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు తమకు హామీ ఇచ్చినట్టు ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. బాబూరావు, కార్యదర్శి శ్రీ ఎం. ఆనందం రాములు నిన్న చెప్పారు.

చెరకుధర సమస్యపై భావనాచారి సూచన

విజయవాడ, డిసెంబర్ 14 (పి.టి ఐ)

చెరకు ఉత్పత్తిదారులు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి పత్తి దేవేసిన ఎక్కలో కేంద్ర ప్రభుత్వం 1975-76 సంవత్సరపు చెరకు కనిష్ట ధరను హెచ్చించగలదని రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. భావనాచారి సూచించారు.

గురువారం రీత్రినుండి తిరిగి వచ్చిన అనంతరం ఆయన పైవిషయాన్ని చెప్పారు

ధూల్‌పేటలో ఎక్సైజ్ అధికారుల దాడులు

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 14

ఎక్సైజ్ అధికారులు నిన్న ధూల్‌పేటలో దాడిచేసి 16 సారా బట్టీలను పట్టుకొన్నారు. 150 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.

28 వేల 760 లీటర్ల వెల్లపు జీరాన్ని కూడా అధికారులు నాశనం చేశారు.

అగ్నిప్రమాదంలో పసిబాలుని మృతి

హైదరాబాద్, డిసెంబర్ 14 (యు.ఎన్.ఐ.)

ప్రకాశంజిల్లా కనిపకుంట్లగ్రామంలో గల మంగళగౌరమ్మ అగ్నిప్రమాదం సంభవించి 18 నెలల పసిబిడ్డ మంటల్లో మాడిపోయాడు. ఈ ప్రమాదంలో తల్లి తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తున్నది.

క్రీడా రంగం

దక్షిణమండల మహిళల ఫుట్‌బాల్ పోటీలలో కేరళజట్టు గెలుపు

హైదరాబాద్, డిసెంబర్ 14 (పి.టి.ఐ.)

దక్షిణమండల మహిళల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కేరళజట్టు గెలుపొందింది. స్థానిక పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన ఈ పోటీలో కేరళజట్టు ఆంధ్రప్రదేశ్ జట్టును ఓడించి కమలాన్రోఫీ గెలుచుకున్నది. కర్నాటకజట్టు రన్నర్స్‌గా వచ్చింది. కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లమధ్య లీగ్ పద్ధతిలో ఈ పోటీ జరిగింది. ఆంధ్రప్రదేశ్ జట్టుకు తృతీయస్థానం లభించింది.

జనవరి 3వ తేదీన నాగపూర్‌లో జరిగే అంతర్ మండల ఫుట్‌బాల్ పోటీలలో దక్షిణమండలం తరపున కేరళజట్టు పాల్గొంటుంది.

* * *

దక్షిణమండల అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

మద్రాసు, డిసెంబరు 14 (పిటిఐ)

దక్షిణమండల అంతర్రాష్ట్ర పాఠశాలల క్రికెట్ పోటీలో ఈసారి కూడా గెలుపు హైదరాబాద్ జట్టుదే కాగా సూచనలు దాహాటంగా కనిపిస్తున్నాయి. నేడు రెండవరోజున ఆట హైదరాబాద్, ఆంధ్ర జట్ల మధ్య జరిగింది. హైదరాబాద్ జట్టు 7 వికెట్లకు 411 పరుగులు చేసింది. ఆంధ్రజట్టు 8 వికెట్ల వద్ద 85 పరుగులు చేసింది. పోటీలు సేపటితో ముగుస్తాయి.

* * *

ఆలిండియా ఓపెన్ అథ్లెటిక్స్

అట్టోర్, డిసెంబరు 14

విమానవిలాసయాత్ర

వినోదయాత్రికులకోసం నిర్వహిస్తున్న విమానవిలాస యాత్రలను అనివార్య కారణాల వల్ల నేటి నుండి తాత్కాలికంగా నిలిపివేస్తున్నాము. తిరిగి ప్రారంభించే తేదీలను పత్రికల ద్వారా తెలియజేయడం జరుగుతుంది. ఇదివరకే టికెట్లు జారీచేసినవారు హైదరాబాద్ విమానాశ్రయం తర్వాత ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు డబ్బు తీసుకోవచ్చు. యాత్రావిలాసులకు కలిగిన ఇబ్బందికి చింతిస్తున్నాము.

అగ్రికల్చరల్ జనరల్ ఎవియేషన్ కోఆపరేటివ్ సొసైటీ
హైదరాబాద్

సుప్రీమ్ కోర్టుకు అపీలు చేసుకోవడానికి బిల్లాకు అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (యు.ఎన్.ఐ)

శ్రీ వి. శ. వర్మిన్ కేసులో తాను ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనడానికి శ్రీ కె. కె. బిర్లాకు ఢిల్లీ హైకోర్టు మొన్న అనుమతి నిరాకరించింది.

హిందుస్థాన్ టైమ్స్ సంపాదకుడిగా శ్రీ వర్మిన్ తొలగింప యత్నించడం పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరమనే నిర్వాదులను విచారించే అధికారం ప్రెస్ కౌన్సిల్‌కు లేదన్న శ్రీ బిర్లా వాదనను గత సెప్టెంబర్ 22న ఇచ్చిన తీర్పులో హైకోర్టు తిరస్కరించింది. దాని పై సుప్రీమ్ కోర్టుకు వెళ్ళడానికి అనుమతి కోరుతూ ఆయన దరఖాస్తు పెట్టుకొన్నారు

జిల్లా కేంద్రాలలో రంగస్థలాల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం

గుడివాడ, డిసెంబర్ 14 (పి. టి. ఐ)

నాటక కళను ప్రోత్సహించడానికై జిల్లా కేంద్రాలలోను ఇతర ప్రధాన పట్టణాలలోను రంగస్థలాలను రాష్ట్రప్రభుత్వం నిర్మించదలుస్తున్నదని రాష్ట్ర సమాచార అర్థికశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు తెలిపారు.

ప్రఖ్యాత తెలుగు నవీ నటుడు కైకల సత్యనారాయణ పేర నిర్మించిన మునిసిపల్ ఆడిటోరియానికి అర్థిక మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వం తమ నిమిత్తమై ఒకకోటి 50 లక్షల రూపాయలను ప్రత్యేకించింది. ఇందులో కోటి రూపాయలు ఆడిటోరియంల నిర్మాణానికి, 50 లక్షలు స్థలాలను జారీదు చేయడానికి మ్యాచింగ్ గ్రాంటుగా ఇవ్వగలదని మంత్రి శ్రీ రంగారెడ్డి తెలిపారు.

గుడివాడ వాస్తవ్యులైన శ్రీ కైకల సత్యనారాయణకు అర్థిక మంత్రి తన నందర్భంగా "నటశేఖర" అనే బిరుదు ప్రదానాన్ని చేశారు.

కాంబోడియా సరిహద్దులో ఘర్షణ

బాంగ్‌కాక్ డిసెంబర్ 14 (రాయిటర్)

కాంబోడియాలో గతనవ్రిల్‌లో కమెర్ వర్గం వారు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంబోడియా థాయి దేశాల మధ్యసరిహద్దులో మూడు రోజులుగా జరిగిన సంఘర్షణలో ముగ్గురు కెమెర్ సైనికులు చనిపోయారని తెలుస్తున్నది. ఇక్కడికి 135 కిలో మీటర్ల దూరంలో కల ప్రాకాయికలు రాష్ట్రంలోని అఫ్రాయా జిల్లా సరిహద్దులో ఈ ఘర్షణలు జరిగాయి.

రాష్ట్రంలో అడవుల పెంపకానికి పథకం

కేంద్రప్రభుత్వం యోచన

హైదరాబాద్, డిసెంబర్ 14 (యుఎన్ఐ)

కాగితపు పరిశ్రమకు సరిపడే వేగంగా పెరుగుతుంది చెట్లు అడవులను ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రాలలో విస్తారంగా పెంచడానికి ఒక పథకం రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు అటవీశాఖ ప్రతినిధి ఇక్కడ చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని చింతపల్లి అడవులలోను, అరకు, మారేడుమల్లి ప్రాంతాలలోను ఈ తోటలను పెంచుతున్నట్టు ఈ ప్రతినిధి చెప్పారు.

నిపుణుల బృందం ఏర్పాటు

న్యూఢిల్లీ:- దేశంలో అటవీ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అవసరమైన అంగబలం, శిక్షణ పద్ధతులపాయాలను గురించి పరిశీలించేందుకు కేంద్రప్రభుత్వం ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది.

కలకత్తాలో పొగమంచువల్ల రైళ్ళకు ఆటంకం

కలకత్తా, డిసెంబరు 14 (పి. టి. ఐ.)

కలకత్తాలో నేటి ఉదయం పొగమంచు దట్టంగా క్రమ్ముకొని నాలుగు గంటల కాలం రైళ్ళు, విమానాలు, బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగింది.

కలకత్తా చేరుకోవలసిన రెండు విమానాలను తీవ్రకారణంగా దైనారోకు మళ్ళించారు. వీటిలో ఒక విమానంలో కాంగ్రెస్ అధ్యక్షుడు బారువా ఆయన పత్నీ మణి ఉన్నారు.

చిన్న రైతులనుండి కూడా ధాన్య సేకరణకు యోచన

మంత్రి నరసారెడ్డి వెల్లడి

కర్నూలు, డిసెంబరు 14 (పి.టి.ఐ)

ధాన్య సేకరణ ధర పెంచి చిన్న రైతుల వద్ద నుండి కూడా ఎకరాకు క్వింటాలు వంతున లెవీధాన్యం సేకరించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీవి. నరసారెడ్డి నేడిక్కడ తెలియజేశారు. కర్నూలు జిల్లా పరిషత్ ఇష్టాగోష్ఠి సమావేశంలో మాట్లాడుతూ అయన పై విధంగా అన్నారు.

కిరోసిన్‌పై స్థానిక పన్నుల తగ్గింపు: మాలవీయ సూచన

జౌనపూర్ (యు. పి.) డిసెంబరు 14 (యు. ఎన్. ఐ.)

కిరోసిన్ పై అమ్మకపుపన్నువంటి స్థానిక పన్నులను తగ్గించి వినియోగదారులకు ముఖ్యంగా గ్రామీణులకు కిరోసిన్ సరసమైన ధరకు లభ్యమయ్యేటట్టు చూడాలని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు సూచించారు. జగదీశ్‌పూర్‌లో తొలిజిల్లాస్థాయి చిల్లరవర్తకేంద్రానికి శ్రీకారంతోత్సవంచేస్తూ ఆయన పై సూచన చేశారు.

ముద్దుకు జైలుశిక్ష

కొత్తగూడెం డిసెంబరు 14 (పి. టి. ఐ)

రెండు సంవత్సరాల క్రితం ఒక యువతిని బహిరంగంగా ముద్దుపెట్టుకొన్న నేరానికి జగన్నాథం అనే వ్యక్తికి నిన్న మున్సిఫ్ మేజిస్ట్రేట్ 14 నెలల కఠిన కారాగార శిక్ష విధించారు.

పరారీలోఉన్న జగన్నాథాన్ని అదిలాబాదు జిల్లా బెల్లంపల్లిలో పోలీసులు ఇటీవల పట్టుకున్నారు.

తెలంగాణ ఎన్.జి.ఓ.ల సంఘం

హైదరాబాద్, డిసెంబర్ 14 (పి.టి.ఐ)

తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులుగా శ్రీ కె. రామకృష్ణారెడ్డి తిరిగి ఎన్నికయినారు. వీరు ఎన్నిక కావడం ఇది నాలుగవసారి. శ్రీ వి. స్వామినాథం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయినారు.

రైలు ప్రమాదంలో 11 మంది మృతి

టొరాంటో, డిసెంబర్ 14 (రాయిటర్)

ఒక రైలుబండి బస్సును ఢీకొన్నందువల్ల జరిగిన ప్రమాదంలో 11 మంది మరణించారు. ఈ ప్రమాదం నిన్న టొరాంటోలోని లెవెల్ క్రాసింగ్ వద్ద జరిగింది.

ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ, నిర్మల్

పునరావాసము కొరకు నలుకబడు కోపుల (ప్లాట్స్) వేలము

నిర్మల్ అటవీ మండలము (డివిజన్) లోని పునరావాసము కొరకు నలుకబడు కలప కోపులు (రిహాబ్ సేపన్ ప్లాట్స్) వేలము 1976 సం. సోమవారము 22-12-1975 ఉదయము 11.00 గంటలకు నిర్మల్ అటవీ మండలాధికారిచే గాని లేక వారిచే వియమింద బడిన ఇతర అధికారిచే గాని బహిరంగముగా నిర్మల్ అటవీ మండలాధికారి కార్యాలయపు ఆవరణలో నున్న వేలపు హాలులో వేలము జరుప బడును.

వేలము చేయు గణము (యూనిట్సు) ల యొక్క పూర్తి వివరములు మరియు వేలపు నిబంధనలు అటవీ మండలాధికారి కార్యాలయము - మంచి గాని లేక మామడ క్షేత్రాధికారి కార్యాలయము నుండి గాని తేది 15-12-1975 మొదలు కొని 20 వ డిసెంబర్ 1975 వరకు పొందవచ్చును.

పి. యల్. మారెడ్డి,
అటవీ మండలాధికారి
నిర్మల్.

(DIPR-1554/Advt.75)

టెండరు ప్రకటన

లారీ ద్వారా నెల్లూరునుండి లక్సెట్టిపేటకు (అదిలాబాదు జిల్లా) 20 రకపులను రవాణాచేయుటకు రవాణా పరమిలమండి సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు షెడ్యూళ్ళను పంచాయతీ సమితి లక్సెట్టిపేటనుండి 24-12-75 లోగా ఒక్కొక్కటి రూ. 5/- లు చెల్లించి పొందవచ్చును. టెండర్లు దిగువ సంతకం చేసినవారికి 27-12-75 తేదీ మధ్యాహ్నం 2-00 గంటలలోగా చేరునట్లు పంపాలి. స్వీకరింపబడిన టెండర్లు అదే రోజున సాయంత్రం 4 గంటలకు క్రింద సంతకంచేసినవారు లేదా వారి అమోదిత వ్యక్తిచే తెరువబడును. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరునైనా తిరస్కరించుటకు హక్కు క్రిందిసంతకం చేసిన వారికి గలదు. టెండరుదాత్రు 2½% మన రరావతు పైకంగా క్రింద తెల్పిన హెడ్ ఆఫ్ ఎకౌంటుకు చెల్లించాలి.

"847 డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ ఎల్.ఎస్.ఎకౌంట్ పంచాయత్ బాడీకింద ii. పి. ఎస్. వర్క్స్ లక్సెట్టిపేట-జనరల్.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్
పి.ఎస్. లక్సెట్టిపేట

ఆంధ్రప్రదేశ్
అటవీశాఖ పశ్చిమడివిజన్ కరీంనగర్

వేలము నోటీసు

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది చేమనగా కరీంనగరము పశ్చిమ పారెస్టు డివిజన్ 1976 సం॥ చెందిన కలపకూపులు మరియు ఇంతకు ముందు అమ్మబడిన కలప కూపులు కరీంనగరము పశ్చిమ పారెస్టు డివిజన్ అటవీశాఖాధికారిచే లేక వారి అనుమతి పొందిన వారిచే కరీంనగరము పశ్చిమ డివిజన్ అటవీశాఖాధికారి కార్యాలయములో (ఇంతకు ముందు ప్రచురింపబడిన) తేది 29 డిసెంబరు 1975 కు బదులు తేది 28 డిసెంబరు 1975 మంగళవారము రోజున ఉ. 11.00 నుండి బహిరంగముగా వేలము జరుపబడును.

వేలములో పాల్గొనదలచిన వారు వేలము చేయబడు మామిలాల పట్టికలు మరియు వేలము నిబంధనలు మా యొక్క కార్యాలయములోగాని లేక జగిత్యాల, రాయికల్, మంతని, సిరిసిల్లా మరియు కొడిమ్యాల రేంజు కార్యాలయములలో పొందవచ్చును.

యల్. లోహితరెడ్డి
అటవీశాఖాధికారి
కరీంనగర్, పశ్చిమ డివిజన్.

(DIPR-1558/Advt 75)

ఇనిస్టిట్యూట్ ఆఫ్ మోడరన్ టెక్నాలజీ

(సాంకేతిక శిక్షణలో పేరుగాంచినది)
గవర్నమెంట్ రిజిస్ట్రడ్ ఎం.సి.హెచ్. వారిచే ఎన్నుకొనబడినది
కమల్ బజార్ ఎదుట. ఎల్కట్రిసిటీ ఆఫీసు దగ్గర
బాదర్‌ఘాట్. హైదరాబాదు-24

1975 డిసెంబరు 15వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్
శ్రీమతి సరోజని పుల్లారెడ్డి గారిచే

డిప్లొమాలు అందచేయబడును

కోర్సు: ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ ఇంజనీరింగ్
రెడియో మరియు టెలివిజన్
ఎలక్ట్రిక్ మోటార్ వైండింగ్
ఫిట్టర్ మెకానిక్

క్రొత్త బ్యాచ్‌లకు అడ్మిషన్లు ప్రారంభింపబడినవి

జిల్లా పరిషత్ కార్యాలయము,
సంగారెడ్డి, మెదక్ జిల్లా.

నెం. ఎ 1/1991/75 తేది. 10-12-75.

టెండరు ప్రకటన

మెదక జిల్లాలో గల ఉన్నత పాఠశాలలకొరకు పర్నీచరు సరఫరా చేయుటకు గాను సీలువేసిన టెండరు దిగువ సంతకముచేసిన వారి పేరిట కోరబడుచున్నవి. పై పర్నీచరు సరఫరా చేయుటకు సెంట్రలు స్టోర్సు సర్వేజి డిపార్టుమెంటులో రిజిస్టరయిన పరమిలు మరియు టెండరు మామూలు యితర నిబంధనలను సంతృప్తి పరచేవారు టెండరు పంపుకొనవచ్చును. టెండరు పారమును మరియు షెడ్యూలును రూ. 10.00 జిల్లా పరిషత్ మెదక్ మద్దులో అట్టి దాలాను జిల్లా పరిషత్ ఆఫీసులో సమర్పించి ఆఫీసు పనిచేయు వేళలలో 18-12-75 నుండి 20-12-75 వరకు పొందవచ్చును. సీలు చేసిన టెండరు పారము 30-12-75నాడు 2-00 గంటల వరకు స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 4.00 గంటలకు కార్యదర్శిగారి సమక్షమున టెండరు తెరువబడును. టెండరు అంగీకరించుటకు గాని విరాకరించుటకుగాని కార్యదర్శి జిల్లా పరిషత్ మెదక్ అధికారము గలదు. ఎట్టి ఆక్షేపణలు చెల్లనేరవు. టెండరు పారము సమర్పించినవుడు అమ్మకపు పన్ను మరియు ఆదాయపు పన్నుయొక్క క్లియరెన్సు పత్రము జతపరుచవలసి యుండును. మరియు సెక్యూరిటి డిపాజిటు రూ. 3,200/-దరావతు చాలానద్వారా జిల్లాపరిషత్ మద్దులో జమచేసి, చాలాను జత పరుచవలెను.

ఇందునిమిత్తము ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరపబడవు.

ఎం. ఏ. బాసిత్
కార్యదర్శి
జిల్లా పరిషత్తు మెదక్ జిల్లా.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయము, పి.డబ్ల్యు.డి.
స్పెషల్. డి పి ఎ పి డివిజన్. నాగర్‌కర్నూలు

నెం. డి బి/డి పి ఎ పి/75/1064

టెండరు ప్రకటన

డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ డి పి ఎ పి, మహబూబ్‌నగరు

దిగువ సూచించిన పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డివిజన్, డి పి ఎ పి, నాగర్‌కర్నూలు కాలూకా, మహబూబ్‌నగర్ జిల్లా వారిచే ప్రచురించిన పరమిలు మరియు 3వ కాలమలో నూచించిన కంట్రాక్టర్లనుండి 10-7-1967 తేదీగల జి ఓ ఎం ఎస్ నెం. 1077 ప్రకారం రిజిస్టరైనట్టి 10వ కాలంలో పేర్కొన్నట్టి తేదీన మధ్యాహ్నం 3-00 గంటలవరకు సీలు వేయబడిన టెండర్లు స్వీకరింపబడును. టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు టెండరుదార్లు, వారి అమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

1.	పనిపేరు	ఆంధ్రప్రదేశ్ మహబూబ్‌నగర్ జిల్లా, అచ్చంపేట తాలూకా బొమ్మనపల్లి గ్రామంలోహ్యాచరీ నిర్మాణము.
2.	కాంట్రాక్టు పైకం	ఎల్. ఎస్.
3.	టెండరుతో జతపర్చవలసిన దరావతు పైకం.	రు. 3,280-00
4.	కాంట్రాక్టు పైకం	రు. 2,18,300-00
5.	పూర్తిచేయుటకు గడువు	12 నెలలు
6.	సేల్స్‌టాక్స్‌తోసహా టెండరు షెడ్యూలు జారీదు	రు. 32-00
7.	టెండరు షెడ్యూలుకు దరఖాస్తులు స్వీకరించే ఆఖరు తేది	20-12-1975
8.	టెండరు షెడ్యూళ్ళు ఏ గడువులో ఇవ్వబడేది	24-12-1975 నుండి 27-12-1975 వరకు
9.	కాంట్రాక్టరు తరగతి	III వ తరగతి మరియు పైగా
0.	టెండర్లు స్వీకరించే ఆఖరు తేది	30-12-1975

1. టెండర్లు ఈ కార్యాలయంలో సరఫరా చేయబడిన నిర్ణీతఫారంలో అందజేయాలి. టెండరు షెడ్యూళ్ళను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డి.పి.ఎ.పి. డివిజన్, నాగర్‌కర్నూలు తాలూకా, మహబూబ్‌నగర్ జిల్లా (ఆం.ప్ర.) నుండి వ్రాతపూర్వకమగు దరఖాస్తుతో షెడ్యూలు జారీదుకు అవసరమయ్యే జతానును పంపి పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు. అన కిగల టెండర్లు పైతెల్పిన గడువులో పనిరోజులలో కార్యాలయపువేళల్లో వీనిని పొందుటకు స్వయంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.
2. గడువు తేదీ తదుపరి స్వీకరింపబడిన దరఖాస్తులు పరిశీలింపబడవు.
3. టెండరు షెడ్యూళ్ళకై పంపే దరఖాస్తులోతాటుగా టెండరుదార్లు తమ తిరస్కారణ సాక్ష్యాన్ని పంపాలి. షెడ్యూళ్ళు దొరకనివారు సాక్ష్యాన్ని పొందువర్నని పక్షంలో టెండరు షెడ్యూళ్ళు ఇవ్వబడవు. పై తెల్పిన గడువు పదువరి టెండరు షెడ్యూళ్ళు ఇవ్వబడవు.
4. టెండరు షెడ్యూళ్ళ జారీదును ఫైనాన్సరీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పిడబ్ల్యుడి, స్పెషల్, డి.పి. ఎ.పి. డివిజన్, నాగర్‌కర్నూలు కాలాకు హెడ్ ఆఫ్ అకౌంటు "332 క్యాష్ రెమిటెన్సెస్ అండ్ అడ్జెస్టుమెంట్స్ నిట్టీన్ ఆఫీసర్స్ టెండరింగ్ ఎకౌంట్స్ టు ది సేల్స్ ఎకౌంటెంట్ జనరల్ (ఎ.పి. ఎ.పి. హైదరాబాదు), పిడబ్ల్యుడి, రెమిటెన్సెస్ III అదర్ రెమిటెన్సెస్ (బి) బిల్డింగ్స్ అడ్జస్టుబుల్ టు పి.డబ్ల్యు.డి"కు చెల్లించాలి. టెండరు షెడ్యూళ్ళ జారీదుకు మనియార్డరు అంగీకరింపబడదు. ఒకసారి చెల్లింపబడిన టెండరు షెడ్యూళ్ళ జారీదు ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు.
5. పై తెల్పిన దరావతు పైకాన్ని ఫైనాన్సరీ చలాను రూపంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి, స్పెషల్ డి. ఎ. ఎ. డివిజన్, నాగర్‌కర్నూలు పేరిట హెడ్ ఆఫ్ ఎకౌంటు "కె డిపాజిట్స్, అండ్ అడ్వాన్సెస్ (బి) డిపాజిట్ నాట్ బేరింగ్ ఇంట్రస్ట్ 343 సివిల్ డిపాజిట్స్ సెక్యూరిటీ డిపాజిట్స్"కు చెల్లించాలి. మరియు దరావతు పైకానికి ఫైనరీ చలానును తప్పనిసరిగా సీల్డు కవరుకు జతపర్చాలి. లేనిచో టెండరు తిరస్కరింపబడును.
6. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరూ లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పిడబ్ల్యుడి, స్పెషల్, డి.పి. ఎ.పి. డివిజన్, నాగర్‌కర్నూలుకు హక్కు గలదు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిడబ్ల్యుడి.
స్పెషల్ డి.పి. ఎ.పి. డివిజన్, నాగర్‌కర్నూలు.

రాష్ట్రపతి పాలనలో ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్

హైదరాబాదు

నిజామాబాదు ఆర్.ఎస్. నుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములకు భారతప్రభుత్వ (పూల్), మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మరియు కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ వగైరాలను నిర్వహించుటకు మరియు రవాణా చేయుటకు వేర్ హౌస్ మేనేజర్ నిర్మల్ పేరిట సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు పారాలను క్రింది సంతకం చేసినవారి కార్యాలయంనుండి ఉదయం 9.00 గంటలనుండి 5.30 గంటలమధ్య పొందవచ్చును. దరావతు పైకం రు. 250/-లతో బాటుగా టెండర్లు అందజేయుటకు ఆఖరు తేది 27-12-1975 సాయంత్రం 5.30 గంటలు. అవి 29-12-1975 తేది మధ్యాహ్నం 3.00 గంటలకు పంపబడించిన టెండరుదార్లు లేదా వారి అమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

నియామకం మరియు కాంట్రాక్టు గడువుకు హక్కులు మేనేజింగ్ డైరక్టర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాదుకు గలదు.

కె. భాస్కరరెడ్డి
వేర్ హౌస్ మేనేజరు
ఆం.ప్ర. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్
నిర్మల్.

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ జుడిషేచర్ హైకోర్టులో

సి. ఎం. పి. నెం. 1 ఇన్ ఆప్ 1975
ఎ. ఎస్. నెం. 222 ఆప్ 1975
కలెక్టర్, నిజామాబాద్

మరియు

—అప్పీలుదారు

కె. లింగాగౌడ్ తదితరులు ప్రతివాదులు

నేను, వి. యాదగిరిరావు, తండ్రి: కొండలరావు, వయస్సు 52సంవత్సరాలు, నివాసం: నిజామాబాద్, క్రింది విధంగా తెలియ చేస్తున్నాను.

నేను అప్పీలుదారును. నాకు నేను విషయం బాగా తెలుసు.

2. పై అప్పీలులో ప్రతివాది ఎర్రావహోడ్ నివాసి. చిరపరిచితుడు నాకు తెల్పిన ఆతని చిరునామా: బలరాంగౌడ్, తండ్రిపేరు నాగగౌడ్, ఎర్రావహోడ్, కామారెడ్డి తాలూకా హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్‌లోగల ప్రభుత్వ ప్లీడరు కార్యాలయము నుండి పలు సందర్భాలలో ప్రతివాదికి నోటీసులు పంపియున్నాడు కాని సదరు నోటీసులు చిరునామాదారుడు లేదని తిరిగి వచ్చినవి ప్రతివాది కాలాలనే ఈ నోటీసులుతీసుకొనుటలేదని నమ్ముచున్నాను.

3. కాబట్టి గౌరవనీయులైన కోర్టువారిని ప్రత్యామ్నాయమైన సర్వీసు ద్వారా ఉత్తర్వు నివ్వవలసినదిగాను మరియు యీకేసులోని అన్నిపరిస్థితులు కోర్టువారికి తెలిసివున్నందున అట్టి ఉత్తర్వు లేదా ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరుచున్నాను.

నా తో

ఎఫ్ిడేవిట్ మూవరు కంటెంట్
నిజామాబాద్ జిల్లా (ఆం.ప్ర.)
నా సమక్షంలో

టెండరు ప్రకటన

క్రింద తెలుపబడిన బలములను మెదక్ జిల్లాలోగల సెకండరీ పాఠశాలలకు సరఫరాచేయుటకు సీలు వేసిన టెండర్లు దిగువ సంతకము చేసిన వారిపేర కోరబడుచున్నవి. సైన్సు మెటీరియల్స్ మరియు ఇతర మెటీరియల్స్‌ను సరఫరా చేయుటకు సెంట్రల్ స్టోర్సు సర్వేజి డిపార్టుమెంటులో రిజిస్టరయిన పరమిలు మరియు ఇతరత్ మామూలు నిబంధనలను సంతృప్తిపరచేవారు టెండరు పంపుకొనవచ్చును. టెండరు అంగీకరించుటకుగాని విరాకరించుటకుగాని కార్యదర్శి జిల్లా పరిషత్ మెదక్ గారికి అధికారము కలదు.

బలములు	సుమారు పైకము	టెండరు పారము వెల	సెక్యూరిటి కరావతు
సైన్సు పరికరములు, మ్యూనువేలు, డ్రాయింగు మరియు గార్డెనింగ్ పరికరములు.	రూ. 63,000/-	రూ. 20/-	రూ. 6,300/-

టెండరు పారము కార్యదర్శి జిల్లా పరిషత్ గారికి 10-12-75 వ తేది మధ్యాహ్నము 2-00 గంటలలోగా చేరునట్లు పంపాలి మరియు అదేరోజు సాయంత్రము 3-00 గంటలకు కార్యదర్శి జిల్లా పరిషత్ గారిచే లేక వారి అనుమతితో వారి బాండుదుల్ తెరువబడును. టెండరు పారము మరియు షెడ్యూలును రూ. 20-00 జిల్లా పరిషత్ మెదక్ మద్దులో జమచేసి అట్టి చాలానును జిల్లాపరిషత్ కార్యాలయములో సమర్పించి ఆఫీసు పనిచేయువేళలలో 18-12-75 నుండి 20-12-75 వరకు పొందవచ్చును. ఈ ప్రమోజనమను నిమిత్తము మనియార్డరు అంగీకరింపబడదు. టెండరు దాఖలు చేయునపుడు ఆదాయపు పన్ను మరియు అమ్మకపు పన్ను యొక్క క్లియరెన్సు పత్రము జతపరుచవలసి యుండును. ఇందు నిమిత్తము ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరపబడవు.

యం. ఏ. బాసిత్
కార్యదర్శి
జిల్లా పరిషత్ మెదక్ జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ
ప్రభుత్వ వ్యాపార విభాగము

నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రభుత్వ ఆదేశము నెం. 4011 (ఆహార వ్యవసాయశాఖ) తేది 11-12-1975 లో 1976 సం॥ పు తునికి ఆకుల కాలమునకు ప్రభుత్వ స్థలము నుండి తునికి ఆకుల సేకరణకై ఈ క్రింది రేట్లను ప్రభుత్వ ఆదేశము నెం॥ 800 (ఆహార వ్యవసాయ శాఖ) తేది 11-11-1975 లో నియమించబడిన సలహా సంఘము సలహా ప్రకారము నిర్ణయించబడినవి.

గ్రూపు	ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రము రెండవ భాగము నెం. 43. ది తేది 6-11-1975 న ప్రచురింపబడిన యూనిట్ల వరుస సంఖ్యలు.	మొత్తము యూనిట్లు	ప్రభుత్వ ప్రదేశముల నుండి ఒకప్రామాణిక బస్తా తునికి ఆకుల సేకరణకు గ్రామీణులకు ఇవ్వవలసిన రేటు
గ్రూపు I	1 నుండి 33. 44. 45. 49 నుండి 51. 57 నుండి 61. 65 నుండి 80. 107 నుండి 110. 39 నుండి 43. 48. 56. 62. 64. 81 నుండి 88.	(66)	రూ॥ 70/-
గ్రూపు II	85. 86. 93 నుండి 106. 111 నుండి 118. 140. నుండి 233.	(128)	రూ॥ 60/-
గ్రూపు iii	46. 47. 52 నుండి 55. 88. 84. 87 నుండి 94. 110 నుండి 139. 234 నుండి 357.	(161)	రూ॥ 50/-

యస్. అప్పారావు
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు తరపున
స్టేట్ ట్రేడింగ్ సర్కిల్ హైదరాబాద్ ఆ. ప్ర.

(DIPR-1570/Advt.75)

విజయవంతమైన 8వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు 2.30 6.15. 9.30.

శాంతి — ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్
అంజలి — సికింద్రాబాద్, రిజర్వేషన్ సౌకర్యం

19వ తేదీ శుక్రవారం బ్రహ్మాండమైన విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!

19వ తేదీ శుక్రవారం నుండి 21వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు
ఉ॥ 11.30, 2.30, 6.00, 9.30



బసంత్ — హైదరాబాద్
మీరా — ఎయిర్‌కూల్డ్, బైరఖాన్
అప్సర — లాల్‌దర్వాజా
చిత్రాణి — సికింద్రాబాద్
పరోజ్ — వరంగల్
దుర్గాకళామందిర్ — వరంగల్
సుందర్ — అమ్మం
శ్రీనివాస — అమ్మం
రమేష్ — విజయవాడ
శోభన — కాకినాడ

అడ్వాన్సు బుకింగ్: నేటినుండి అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 గం. నుండి మ. 1 గంటకూ 4 గం. నుండి 8 గం. వరకు పైతరగతులకు కలదు.

వేరే చూడండి వేరే చూడండి

రోజూ 4 ఆటలు 2.30, 6.00, 9.30



వెంకటేశ — సికింద్రాబాద్
మీరా — ఎయిర్‌కూల్డ్, బైరఖాన్
కమల్ — హైదరాబాద్
ప్యారడైజ్ — సికింద్రాబాద్
శోభన — కాకినాడ
2.15, 6.30, 9.45
2.00, 6.00, 9.30

నవీన్ రామమహల్ రాజరాజేశ్వరి అశోక్ వెంకటేశ్వర
వరంగల్ అమ్మం వరంగల్ విజయవాడ కరీంనగర్

అడ్వాన్సు బుకింగ్: అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 గంటలనుండి మ. 1 గంట వరకు సా. 4 గంటల నుండి 8 గంటల వరకు పైతరగతులకు కలదు.

రహత్
15, 16, 17, 18 తేదీలు
ఉదయం 11.00 గంటలకు
వెలుగు వీడలు
కా॥ ఎ. నాగేశ్వరరావు, సావిత్రి
జగ్గయ్య

సాగర్
15, 16, 17, 18 తేదీలలో
రోజూ ఉదయం 11.00 గంటలకు
కొత్త తెలుగు న్యూస్ చిత్రం
కన్నెవయసు
రోజారమణి

LIBERTY
శేషే గొప్ప ప్రారంభం!
రోజూ 3 ఆటలు: 3.30, 6.30 9.30.
'ఎయిర్ హోస్ట్' చిత్రం కంటే గొప్పది
ఇంతకుముందు కనీవినీ ఎరగనంత
గొప్ప చిత్రం
ఎమ్. ఎ. ఎమ్. వారి
స్కైజాక్డ్
(మెట్రోకలర్, పానవిజన్)
లాలీకపూర్, నవీన్, విజేతమీనన్, శేమ్‌బ్రోకర్
నేడే చివరి రోజు
లారెన్స్ ఆఫ్ అరేబియా
(టెక్నికలర్)

విజయవంతమైన 9వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30
వి. రామకోటకం సమర్పించు
శ్రీ లక్ష్మీనరసింహా పిక్చర్స్
స్వర్గం నరకం
పంగం — హైదరాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్
రామా — వరంగల్
వెంకటలక్ష్మి — అమ్మం
అడ్వాన్సు బుకింగ్: "పంగం"లో రోజూ ఉ. 11 గంటలనుండి మ. 1 గంట వరకు సా॥ 4 గంటల నుండి 8 గంటల వరకు పై తరగతులకు కలదు
"రాజేశ్వర్"లో ఆటల సమయాలలో కలదు

నేడే చూడండి

కా॥ ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, అంజలి, కన్నాంబ, టి. సూర్యకుమారి, శివాజీగణేశన్, స్వర్గీయ పద్మశ్రీ జగయ్య.
అప్సర — లాల్‌దర్వాజా
రోజూ 3 ఆటలు 2.15, 6.00, 9.30

5వ సంయుక్తవారం

ఆశీర్వదించిన పవిత్రమైన ఆశీస్సులతో
ఆత్మగౌరవం
బసంత్ — హైదరాబాద్
అలంకార్ — సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30
లక్ష్మి — వరంగల్ అంబే — అమ్మం
త్వరలో విడుదల

ఆరోగ్యశాఖ నిధుల్లో 10శాతం
దేశీయ వైద్యానికి కేటాయింపు
హెూమియోపతి కౌన్సిల్
అధ్యక్షుని అభ్యర్థన

విజయవాడ, డిసెంబరు 14 (ఏటిబి)
సాధారణమైన వ్యాధులకు చికిత్స చేయడంలో కార్మికులకూ, ఉపాధ్యాయులకూ, మూడు నెలంపాటు శిక్షణ ఇచ్చి అలోపతి మందులు వాడేట్టు చేయడం కంటె హోమియోపతి, ఆయుర్వేద వైద్య విధానాలలో అనుభవంగల ఆర్.ఎమ్.పి.లకు తగు ప్రోత్సాహం ఇవ్వడం ఉచితమని రాష్ట్ర హోమియోపతి మెడికల్ కౌన్సిల్ కార్యాచరణ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎన్. కృష్ణారావు ఇటీవలఇక్కడ అన్నారు.

గ్రామ ప్రాంతాలలో 80 శాతం ప్రజలకు వైద్య సౌకర్యం లభించవలసిన్నుది హోమియోపతి, ఆయుర్వేద వైద్యులేనని ఆయన అన్నారు.

వైద్యంతో సంబంధంలేనివారికి శిక్షణ ఇవ్వడానికి నిధులను వ్యర్థంచేసే కంటె వైద్యంలో అనుభవంఉన్న ఆయుర్వేద, హోమియోపతి వైద్యులను ప్రోత్సహించడానికై ఆ నిధులను వినియోగించడం ఉచితమని ఆయన అన్నారు.

వైద్య, ఆరోగ్యశాఖ నిధులో 10శాతం దేశీయవైద్య విధానాల అభివృద్ధికి కేటాయించడం అవసరమని ఆయన అన్నారు.

చెరకు పంటలో
ఆధునిక పద్ధతులు
డాక్టర్ కృష్ణారావు వివరణ

విజయవాడ, డిసెంబర్ 14 (ఏ.టి.బి)
చెరకు పంటలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కృష్ణారావు చెరకు పండించే రైతులను కోరారు.

చెరకు పరిశోధకులు, అభ్యుదయ రైతుల వెబినార్‌ను ఆయన ప్రారంభోత్సవం చేస్తూ వివిధ ప్రాంతాల్లో ఒక్కొక్క వేల వాతావరణానికి అనుకూలమైన చెరకు వంగడాలను కనుగొనాలని పరిశోధకులకు సూచించారు.

చెరకుపై పరిశోధన జరుపుతున్న శాస్త్రజ్ఞులు తమ పరిశోధనా ఫలితాలను రైతులకు తెలియ జేయడంలేదని సూతన పద్ధతులను గురించి విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవశ్యకత ఎంతైనా కలదని ఆయన అన్నారు.

పరకుల రవాణాలో
రైల్వేల రికార్డు

సికింద్రాబాద్, డిసెంబరు 14
పరకుల రవాణాలో గత జూలై నెలలో దక్షిణమధ్య రైల్వే రికార్డు సృష్టించింది. సెప్టెంబరు నెలలో రోజుకు 1668 బ్రాడ్‌గేజ్ వేగన్లు రవాణా చేయగా నవంబరు నెలలో రోజుకు 1715 వాగన్లు రవాణా చేసింది.

వస్తువుల రాశిగా తీసికొంటే గత నెలకంటె నవంబరు నెలలో దాదాపు ఏడెనిమిది రవాణాలు ఎక్కువగా జరిగాయి. సెప్టెంబరు నెలలో రోజుకు 783 వేగన్ల బొగ్గును ఎంగరేజీ కాలరీమండి ఎగుమతిచేయగా నవంబరునెలలో రోజుకు 818 వేగన్ల రవాణాజరిగింది. గత సంవత్సరం నవంబరు నెలలో 8296 వేగన్లు రవాణా జరిగితే ఈ సంవత్సరం నవంబరు నెలలో 8358 వేగన్ల రవాణా జరిగింది.

భీమవరంలో
కార్మిక మంత్రికి
పౌర సన్మానం

భీమవరం, డిసెంబర్ 14
భీమవరం పురపాలకసంఘం ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిశ్రీ టి. అంజయ్యకు పౌరసన్మానం జరిగింది. శ్రీ పి. చంద్రశేఖరరావు సభకు అధ్యక్షత వహించారు.

మునిసిపల్ ఉద్యోగుల శివనాకి మంత్రి శ్రీ అంజయ్య శంకుస్థాపనచేశారు మునిసిపల్ కార్పొరేషన్ స్థానిక అధికారి శ్రీ కె. సత్యనారాయణ మాట్లాడుతూ పారిశుద్ధ్యపని ఎనిమిదిరోజుల గృహనిర్మాణానికి లక్ష యాభై వేల రూపాయల గ్రాంటు ఇప్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

భీమవరం షాప్స్ అండ్ ఎస్టాబ్లిషమెంట్ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీ అంజయ్య మాట్లాడుతూ షాప్స్ అండ్ ఎస్టాబ్లిషమెంట్ చట్టంవల్ల అందరికీ లాభం చేకూరేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు. శ్రీ బంగారాజా ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వంకా సత్యనారాయణ శ్రీ ఎమ్. వి. రాఘవరావు శ్రీ పి. వాసుదేవు శ్రీ కారుమూరి వెంకటేశ్వరరావు శ్రీ పెదుకుపాడ నుబ్బారావు సభలో ప్రసంగించారు.

ఆదివారం బజారులో ఏర్పాటైన బహిరంగ సభలో కార్మికమంత్రి శ్రీ అంజయ్య ప్రసంగించారు. శ్రీ కె. సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మెంటే పద్మనాభం శ్రీ కపాలి, శ్రీ వీరప్పసభలో ప్రసంగించారు. శ్రీ నుబ్బారావు వందన సమర్పణ చేశారు.

Printed by K R Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publishers K R Nandagopal L.M.R.E. Editor Gora Sastry

పంగం
(ఎయిర్‌కండిషన్, హైదరాబాద్)
15, 16, 17 మరియు 18 తేదీలలో
రోజూ ఉ॥ 11.15 గంటలకు
రేచుక్క—పగటిచుక్క
ఎన్.టి. రామారావు, ఎన్.టి. రంగారావు

ప్రభాత్
నేటినుండి
రోజూ ఉ॥ 11.30 ఆట
అమ్మమాట
శోభన్‌బాబు, వాణిశ్రీ, రాజబాబు
నాగభూషణం

జగత్
రోజూ ఉ॥ 11 గంటలకు
బంగారు గాజులు
నాగేశ్వరరావు, విజయనిర్మల

సుదర్శన్ 35 mm
15, 16, 17 మరియు 18 తేదీలలో
రోజూ ఉదయం 11.15 గంటలకు
భలేరాముడు
నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ, సావిత్రి

సుదర్శన్ 70 mm
15, 16, 17 మరియు 18 తేదీలలో
రోజూ ఉ॥ 11.15 గంటలకు
తలిక్కొడుకులు
కృష్ణ, చంద్రమోహన్, కాంచన, అంజలి

వెంకటేశ
15, 16, 17, 18 తేదీలలో
రోజూ ఉదయం 11.30 గంటలకు
పర్వర్ సుందరం
కా॥ నగేష్, కె.ఆర్ విజయ, హరనాథ్

శ్రీనివాస 35MM
15, 16, 17, 18 తేదీలలో
ఉదయం 11.45 గంటలకు
గాంబ్లర్
(కలర్)
దేవానంద్, జహీదా, సత్యనారాయణ

శాంతి
రోజూ ఉ. 11.30 గం.
విజయా వారి
మాయాబజార్
(సరికొత్త కాపి)
కా॥ ఎన్.టి.రామారావు, ఎ.నాగేశ్వరరావు, సావిత్రి, ఎస్.వి. రంగారావు, రేలంగి, గుమ్మడి

నేడే చూడండి!
విశ్వశాంతి వారి
కంచుకోట
కా॥ నటరత్న పద్మశ్రీ ఎన్.టి. రామారావు, కాంతారావు, సావిత్రి, దేవిక, వాణిశ్రీ, రాజనాల పద్మనాభం, కాంచన.
సాగర్—హైదరాబాద్
రోజూ 3 ఆటలు
2.30, 6.00, 9.30 గం॥

6వ సంయుక్తవారం!
శ్రీ గౌరీ పిక్చర్స్
ఈకాలం దంపతులు
పర్యవేక్షణ, నిర్మాత:
డి. యోగానంద్ ఎన్ రామచంద్రమ్

దీపక్
హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30
శ్రీ నేవనలి ఆర్ట్ పిక్చర్స్ విడుదల

నేడే చూడండి
వర్మిపి పిక్చర్స్
కర్ణ
కలర్ ణ

దర్శకత్వం, నిర్మాత
బి. ఆర్. పంతులు
కా॥ ఎన్. టి. రామారావు, దేవిక, శివాజీగణేశన్, సావిత్రి
చిత్రాణి—సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30
ఎన్.ఎన్.ఎ.పి. రిలీజ్

24వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు
2.30, 6.15, 9.30



బాలాజీ—ముషీరాబాద్
ప్రభాత్
విశాఖపట్నం
తదుపరి మార్పు
బాలాజీ—సిద్ధిపేట

21వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

సెలక్టు—లాల్‌బాగ్
తదుపరి మార్పు: తీరందాజ్—కరీంనగర్

11వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

సుదర్శన్—35 ఎం ఎం
ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్
వెంకటేశ్వర — మిర్యాలగూడ
భారత్ — మహబూబ్‌నగర్

42వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

సుదర్శన్—70 ఎం ఎం
ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్
భవాని — జడ్చర్ల
అన్నపూర్ణ — కర్నూల్
శ్రీనివాస — గోదావరిఖని
లక్ష్మీటాకీస్ — యాదగిరిగుట్ట

దీపక్
విజయవంతమైన 4వ వారం
ప్రేక్షకులనిండ ప్రేక్షకులతో ప్రదర్శింపబడుచున్నది.
15, 16, 17, 18వ తేదీలలో
ఉ. 11.30 గంటలకు
మురళీకృష్ణ
(సరికొత్త కాపి)
నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, శారద

అడ్వాన్సు బుకింగ్ నేడే ప్రారంభం
విక్రాంతి, స్కైలైన్ ఉ: 11 నుండి 1 గం. సా: 4 నుండి 6 గంటలవరకు
శ్యామ్ ఉ: 11 నుండి 1 గం. సా: 5 నుండి 7 గంటలవరకు
సంగీత్: 11 నుండి 1 గం. 4.30 నుండి 6 గంటలు
అల్కా, శోభన ఆటలు నేడే!
19-12-75 శుక్రవారం గొప్ప విడుదల!

అలంకార్ చిత్రకారి
ఫరార్
(తొస్టుమన్ కలర్)
దర్శకుడు: శంకర్ ముఖర్జీ
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
రచన: గుల్జార్
కండీ కపూర్, అమితాబచన్, రాజన్ హస్కార్, అరా, జయశ్రీటి.

19వ తేదీ శుక్రవారం నుండి రోజూ 4 ఆటలు
విక్రాంతి: 12.00, 3.15, 6.30, 9.30
సంగీత్ 70ఎంఎం: 12.45, 3.30, 6.30, 9.30
అల్కా సంగీత్ శోభన విక్రాంతి శ్యామ్ స్కైలైన్
12.30, 3.30, 6.30, 9.30
తీరందాజ్—గుల్బర్గా రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్

19వ తేదీ శుక్రవారం రోజు ఉదయం ఆటతో
బ్రహ్మాండమైన విడుదల!
కిరాతకుడుగా అమ్మింది దోపిడీదొంగగా జీవించి, నారదమహాముని ఉపదేశించిన మరనామస్మరణతో దైవకృపనందుకుని మానవ సంస్కృతికి, నైతిక విలువలకు తిరిగిలేని విధంగా, రామాయణ మహాకావ్యమును, రచించి హైందవజాతికే వెలుగు నిచ్చిన మహోపకారుడు ఆదికవి వాల్మీకి జీవితగాథ
నటరత్న, పద్మశ్రీ యన్.టి. రామారావు వాల్మీకిగా నటించిన గొప్ప చిత్రము

కా॥ ఎన్.టి రామారావు, పద్మనాభం, రాజనాల, రాజసులోచన, వి నాగయ్య.
కమల్ హైదరాబాద్
శుక్ర, శని, ఆది రోజూ 4 ఆటలు 11.30, 3.30, 6.00, 9.30